


ఇసుక మాటున కట్టలు

గతంలో పార్సిల్ లారీలు, అంబులెన్స్‌లను డబ్బు తరలింపునకు ఉపయోగించారు. ఇప్పుడు అధికార పార్టీ నేతలు ఇసుక లారీలను వాడుకుంటున్నారని తెలిసింది. ఈ లారీలకు బిల్లు ఉన్నా, లేకున్నా ఎక్కడా పోలీసులు ఆపకపోవటం, తనిఖీ కూడా నామమాత్రంగా చేస్తుండటంతో వారికి అడ్డులేకుండా పోతోంది. వీటిలో డబ్బు తరలిపోతున్నా పట్టించుకోవడంలేదని ఇటీవల జనసేన నేతల ఆరోపించారు. అయినా పోలీసులు అంతంతమాత్రంగానే చూసి వదిలేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఇసుక తవ్వకాల ద్వారా వచ్చిన మొత్తాలను కూడా ఏరోజుకారోజు కొన్ని చోట్ల నేతలు ఆదేశించిన వారికి అందిస్తున్నారని చెబుతున్నారు. ఒక్కో రీచ్‌లో ఒక్క రోజులో జరుగుతున్న వ్యాపారమే అధికారికంగా రూ.20 లక్షలు అనధికారికంగా రూ.కోటిపైనే ఉంటుం డటంతో ఈ డబ్బూ అభ్యర్థులకు ఇప్పుడు కల్పతరువుగా ఉపయోగపడుతోంది.





- ఉద్యోగులకు ప్రలోభాలు..
- ఓటుకు రూ.3 వేలు రేటు
- వ్యతిరేకిస్తున్న ఉపాధ్యాయులు

ఆ ఓట్లకు.. ఎర

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఎన్నికల్లో ఆ ఓటుకు అత్యధిక ప్రాధాన్యం ఉంది. ఉద్యోగ వర్గాల ఓటర్ల తీర్పుపైనే ప్రభుత్వాలు ఏర్పడు తుంటాయి. ముందుగా పోస్టల్ బ్యాలట్‌లనే లెక్కిస్తారు. వీటి ట్రెండ్ ఆధారంగా ఏ ప్రభుత్వం ఏర్పడుతుందో అసలు ఓట్ల లెక్కింపు కంటే ముందుగానే అర్థమవుతుంది. ప్రతి ఎన్నికల్లో ఉద్యోగులు ఇచ్చే తీర్పు ఆధారంగా ప్రభుత్వాలు ఏర్పడటం చూశాం. ఈ సారి కూడా ఉద్యోగ వర్గాల ఓటుకు అత్యధిక ప్రాధాన్యం సంతరించుకుంది. ఉద్యోగులను ప్రలోభపెట్టేందుకు వైసీపీ అభ్యర్థులు తెరలేపారు.

ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు 5, 6, 7 తేదీల్లో ఓటు హక్కును వినియోగించుకుంటారు. ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్‌లను జారీ చేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 17,770 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయనున్నారు. ఇందు కోసం ఎన్నికల యంత్రాగం ఏర్పాట్లు చేసింది. పోస్టల్ బ్యాలెట్ ఓటును కవర్‌లో పెట్టి పోస్టులో గతంలో పంపేవారు. పేరు పోస్టల్ బ్యాలెట్ అయినా ఈ విధానంలో ఎన్నికల కమిషన్ మార్పు తీసుకొచ్చింది. ఉద్యోగుల కోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేసింది. నేరుగా వారి కేటాయించిన తేదీల్లో ఆయా కేంద్రాల్లో ఓట్లు వేయనున్నారు.

కొందరిని ఏజెంట్లుగా..

ఉద్యోగుల ఓట్లకు డబ్బుతో ఎరవేసేందుకు వైసీపీ అభ్యర్థులు రంగం సిద్ధం చేసుకున్నారు. ఉద్యోగుల్లోనే కొందరిని ఏజెంట్లుగా నియమించుకొని ఓట్ల కొనుగోలును చేపట్టారు. ఈ ప్రక్రియను విస్తృతంగా అమలు చేస్తున్నారు. ఓటుకు రూ.3 వేలు రేటు నిర్ణయించారు. భారీగా ఓట్లు కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేసుకున్నారు. ఆర్వో కార్యాలయాల నుంచి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగుల వివరాలను సేకరించారు. వారి చిరునామాల ఆధారంగా వారి ఇళ్లకు వెళ్లి బేరసారాలు చేస్తున్నారు. దీంతో తెలుగుదేశం అభ్యర్థులు కూడా అప్రమత్తమయ్యారు. కొన్నిచోట్ల ఉద్యోగుల ఓట్లు కొనుగోలు చేసేందుకు టీడీపీ కూడా కసరత్తు చేస్తోంది.

ఉపాధ్యాయుల నుంచి తీవ్ర వ్యతిరేకత

ప్రభుత్వం అనుసరించిన విధానాలతో ఇక్కట్లు పడ్డ ఉద్యోగులు వైసీపీ పట్ల కొంత ఆగ్రహంగా ఉన్నారు. ప్రధానంగా ఉపాధ్యాయ వర్గం నుంచి వైసీపీ అభ్యర్థులు తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. కొందరు ఉపాధ్యాయ సంఘాల నేతల ద్వారా ఉపాధ్యాయుల ఓట్లు కొనుగోలు చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలు బెడిసి కొడుతున్నట్లు తెలిసింది. తమ ఓటును వైసీపీకి అమ్ముకోబోమని కొందరు ఉపాధ్యాయులు ముఖం మీదనే చెబు తున్నారు. ఉపాధ్యాయ వర్గం నుంచి వ్యతి రేకత వ్యక్తమవుతుండటంతో మిగతా ఉద్యోగుల మద్దతు పొందేందుకు వైసీపీ అభ్యర్థులు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక్కో నియోజకవర్గంలో రెండు నుంచి మూడు వేల పోస్టల్ బ్యాలెట్లు ఉన్నాయి. గత ఎన్నికల్లో ఉద్యోగులు వైసీపీ అభ్యర్థులకు అనుకూలంగా ఓటు వేసిన విషయం తెలిసిందే. ఆ పరిస్థితులు తారు మారు అవుతుండటంతో సదరు అభ్యర్థులు నష్టపోనున్నారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఉద్యోగులు కూటమి అభ్యర్థులకు మద్దతు ఇచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీద ఉపా ధ్యాయ వర్గం నుంచి వస్తున్న వ్యతిరేకతతో వైసీపీ అభ్య ర్థులు కంగుతింటున్నారు. అవసర మైతే ఓటు రేటు పెంచి ఉద్యోగుల పోస్టల్ ఓట్లు పొందేందుకు సదరు అభ్యర్థులు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఉద్యోగులు వేసే ఓటుపై అభ్యర్థుల భవిష్యత్ ఆధారపడి ఉందని చెప్పవచ్చు.

కొత్తదారుల్లో.. కోట్లు!

- చెక్‌పోస్టులు దాటకుండానే సిద్ధం
- చాలా వరకు ముందే మేల్కొని సర్దేశారు
- అధికార పార్టీకి ఇసుక డబ్బు కల్పతరువే
- వైసీపీ అభ్యర్థులకు సూక్ష్మ రుణ సంస్థల సహకారం



ఎన్నికలంటే ప్రచారం.. పోలింగ్‌కే పరిమితం కావడంలేదు. ఓట్ల పండుగ.. రూ.కోట్లు ఖర్చయ్యే కార్యక్రమంగా మారింది. డబ్బు కట్టలు తెగాల్సి వస్తోంది. ఎన్నికల సంఘం డబ్బు తరలింపును కట్టడి చేసేందుకు చేస్తోన్న యత్నాలు రాజకీయ నాయకుల జిమ్మిక్కులతో ఎక్కడికక్కడ విఫలమవుతున్నాయి. ప్రచార ఖర్చులు ఒకెత్తు అయితే పోలింగ్‌కు ముందు ఓటర్లకు డబ్బు పంపిణీ ఓ పెద్ద ప్రహసనం. ఈ క్రమంలో గతానుభవాలను దృష్టి లో ఉంచుకున్న అభ్యర్థులు రూ.కోట్లు తరలించేందుకు, సమీకరించేందుకు కొత్తదారులతో సిద్ధమయ్యారు. అధికార పార్టీ అభ్యర్థులు ఇప్పటికే డబ్బు విషయంలో సిద్ధమ య్యారని సమాచారం. డబ్బుకు లోటులేకుండా సమ కూర్చుకుని జాగ్రత్త పడ్డారని తెలుస్తోంది. వైసీపీ అభ్యర్థులకు ఇసుక డబ్బు కల్పతరువుగా మారింది. పైగా ఎక్కడికక్కడ గ్రామాల్లో పాతుకుపోయిన సూక్ష్మ రుణ సంస్థల సహకారం కూడా వారికి ఉంది. ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎక్కడా కూడా పెద్దమొత్తంలో నగదు పట్టుబడలేదంటే అభ్యర్థులు ఏ స్థాయిలో జాగ్రత్తగా ఉన్నారో తెలుస్తోంది.

తెనాలి, మే 3 (ఆంధ్రజ్యోతి): గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని అసెంబ్లీ, లోక్‌సభ స్థానాల్లో పోటీలో నిలిచిన అభ్యర్థులు ఎన్నికల ఖర్చుకోసం అవసరమైన డబ్బు సమకూర్చుకోవడానికి కొత్తదారులు వెతుకుతున్నారు. అధికార వైసీపీ తరఫున సిట్టింగ్ ఎమ్మెల్యేలే పోటీలో ఉండగా వారు వెతుక్కోవాల్సిన పనిలేకుండా ముందుగానే అంతా సిద్ధం చేసుకున్నారనేది సమాచారం. ఎన్నికలకు అవసరమైన డబ్బు సంపాదించుకునే అవకాశం కల్పిస్తే, ఒక ఎన్నిక కోసం కాకుండా ఏకంగా పది ఎన్నికలకు సరిపడా డబ్బు వెనకేశారనేది పలుమార్లు ప్రతిపక్ష పార్టీలు చేస్తూ వచ్చిన ఆరోపణే. ఈ రోజుల్లో ఎన్నికలంటే డబ్బు. అభ్యర్థుల ప్రచారానికి జన సమీకరణ నుంచి, ఓటు కోసం ఎర వేసేవరకు అంతా డబ్బుతోనే ముడిపడిఉంది. పోలింగ్ నాటికి డబ్బు కట్టలు తెంచుకోవడానికి సిద్ధమవుతోంది. ఒక్కో అసెంబ్లీ అభ్యర్థి రూ.30 కోట్ల నుంచి, రూ.50 కోట్ల వరకు ఖర్చు చెయ్యాలనే లక్ష్యంతో ఉన్నారనేది బహిరంగ రహస్యమే. అటు ఎంపీ అభ్యర్థులూ వారి ఖర్చులు కాక, తన నియోజకవర్గ పరిధిలో ఉన్న అసెంబ్లీ అభ్యర్థులకూ రూ.10 నుంచి రూ.20 కోట్ల వరకు డబ్బు సర్దుబాటు చెయ్యాల్సి రావడంతో ఒక్కో అభ్యర్థికి రూ.50 నుంచి రూ.80 కోట్ల వరకు ఖర్చు తప్పని పరిస్థితి. కొందరికైతే రూ.100 కోట్లు దాటిపోతున్న పరిస్థితుల్లో ఖర్చంటే లెక్కచేయని వాతావరణం నెలకొంది. ఈ పరిస్థితుల్లో ముందస్తుగా అధికార పార్టీ అభ్యర్థులు డబ్బు సమకూర్చుకోలేని పరిస్థితుల్లో సూక్ష్మ రుణ సంస్థల నుంచి డబ్బు సమకూర్చుకుంటున్నారని సమాచారం. ప్రతి గ్రామం లోనూ ఈ సంస్థలు వేళ్లూనుకుపోయాయి. వారాలు, రోజువారీ వసూళ్ల వంటి సంస్థలు జనానికి సుపరిచితమే. అయితే వీరి దగ్గర భారీ మొత్తంలో ఎప్పుడూ డబ్బు నిల్వ ఉంటుంది కనుక ఈ నెల రోజులు ఎన్నికలకు అడ్డం వేసేందుకు ఇప్పటికే అంగీకరించారని తెలిసింది. ఇక గ్రామాల్లో ఎవరైనా అప్పు కావాలన్నా పెద్ద మొత్తాలు అప్పుగా ఇవ్వకుండా, చాలావరకు లేవని చెప్పేస్తున్నారు. ఎందుకని ఆరాతీస్తే డబ్బు పలానా అభ్యర్థికి సర్దాల్సి వచ్చినందువల్ల ఇవ్వలేకపోతున్నామని బహిరంగంగానే చెబుతున్నారని సమాచారం. ఇవికాక అధికార పార్టీకి చెందిన కొన్ని సంస్థలు, కంపెనీలు, పెద్ద కాంట్రాక్టర్ల నుంచి కూడా డబ్బు అందుతోందని సమాచారం.

ముందుగా మేల్కొన్న అభ్యర్థులు

గత ఎన్నికలతో పోల్చుకుంటే ఈ ఎన్నికల సందర్భంగా ఏ చెక్‌పోస్టులోనూ ఒక రాజకీయ నాయకుడివనో, పలానా అభ్యర్థికి సంబంధించిన డబ్బని భారీ మొత్తంలో నగదు దొరికిన సందర్భాలు తక్కువే. దీనిని బట్టి చూస్తే ఆయా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ముందుగానే మేల్కొన్నారనేది అర్థమవుతోంది. దీనికితోడు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎవరనేది ముందుగానే ఒక నిర్ధారణకు వచ్చారు. అధికార వైసీపీ అయితే ఎన్నికల కోడ్ రాకముందే తమ అభ్యర్థులను నియోజకవర్గ ఇన్‌చార్జిలుగా నియమిస్తూ, వారు ఎమ్మెల్యేగా గెలిస్తే లభించే అధికార లాంఛనాలన్నిటినీ కల్పించేసింది. ఇటు ప్రతిపక్షంలో ఉన్న కూటమి అభ్యర్థులు ఎవరనేది కూడా ఈసారి ముందుగానే తేలిపోవడంతో ఎవరికివారు డబ్బు సమకూర్చుకునే విషయంలో జాగ్రత్త పడ్డారు. అయితే కొన్ని స్థానాల్లో మాత్రమే చివరి నిమిషంలో మార్పులు జరిగినా, వాటిలోనూ డబ్బు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తపడ్డట్లున్నారు. చెక్‌పోస్ట్‌ల వద్ద తనిఖీల్లో పట్టుబడిన నగదు కేవలం రూ.50 వేల నుంచి రూ.లక్ష, రెండు లక్షల వరకు ఉండటం దీనికి నిదర్శనం. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో భారీ మొత్తాలు దొరికింది అంతంతమాత్రమే. గత ఎన్నికల సమయంలో వైసీపీ అభ్యర్థులకు ఏ ఆటంకం లేకుండా డబ్బు అందుబాటు కావడం, అనేక మార్గాల్లో తేలికగా చేరవేశారనే విమర్శలు వచ్చాయి. ఈసారి అధికార వైసీపీనే కాకుండా, ప్రతిపక్ష కూటమి అభ్యర్థులు కూడా గత అనుభవాలతో ముందుగానే జాగ్రత్తపడ్డట్లున్నారు. పోలింగ్‌కు కేవలం తొమ్మిది రోజులే గడువు ఉంటే, చివరి ఐదు రోజుల్లో ఓటుకు డబ్బు పంపిణీ ఊపందుకునే అవకాశం ఉంది. అయితే ఎవరూ హడావిడి పడటం, తొందరపడి దూర ప్రాంతాల నుంచి డబ్బు తరలిస్తున్న పరిస్థితులు కనిపించడంలేదు.





తెనాలి వద్ద తనిఖీలులో చేస్తున్న పోలీసులు (పాత చిత్రం

చెక్‌పోస్టు.. లేదు

జిల్లా, నియోజకవర్గ సరిహద్దులో పెద్దఎత్తున చెక్‌పోస్టులు ఏర్పాటు చేశాం. నగదు, మద్యం, ఇతర తాయిలాలు తరలిపోకుండా పక్కాగా తనిఖీలు చేస్తున్నాం.. అని అటు ఎన్నికల అధికారులు, ఇటు పోలీసులు రోజూ ప్రకటిస్తున్నారు. సంచార బృందాలను కూడా సిద్ధం చేశామని అనుమానిత ప్రాంతాల్లో తనిఖీలు చేస్తున్నామని అధికారులు చెప్తున్నారు. అయితే చాలా ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయలేదు. ఏర్పాటు చేసిన దగ్గర కూడా అంతంతమాత్రంగానే తనిఖీలు చేస్తున్నారని, పెద్దగా డబ్బులు పట్టుపడకపోవడమే ఇందుకు కారణమన్న ఆరోపణలున్నాయి. గతంలో ప్రతి ఎన్నికల సమయంలో తెనాలి-చిలుమూరు రోడ్డులో తెనాలి బయట తప్పనిసరిగా ఒక చెక్‌పోస్ట్ ఉండేది. కానీ ఈ మార్గంలో ఈ సారి ఒక్క చెక్ పోస్టు పెట్టలేదు. పోలీసులకు బుద్ధిపుట్టినప్పుడు సంచార బృందాలతో మాటువేస్తున్నారే కానీ, కచ్చితమైన తనిఖీలు లేవు. అటు కృష్ణా కుడి కరకట్టపైనా, నది దాటే గాలు మార్గాలు, అంతర్గత రోడ్లపై నిఘానే లేదు. పొరపాటున ఎవరైనా పలానా వాహనంలో డబ్బు రవాణా అవుతుందని సమాచారం ఇస్తే తప్ప పోలీసులకు దొరుకుతున్న పరిస్థితిలేదు. దీనిని బట్టి చూస్తే అధికార పార్టీ నేతల హవా నిఘాపైనా ఎంతవరకు పని చేస్తుందనేది అర్థమవుతుంది. వీటన్నిటీ చూస్తుంటే ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణల్లో నిజం ఉందనే అనుమానాలు కలగక మానవు.

ఆదరించండి.. అభివృద్ధి చేస్తా..

- యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా
- ఫోన్ కాల్‌తో సమస్యలు తీర్చేలా ప్రయత్నిస్తా
- ఆంధ్రజ్యోతితో కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు, మే 3: మీ బిడ్డలా ఆదరించండి.. ఐదేళ్లు అండగా ఉంటాను. ప్రజల కోసం అన్ని వేళల్లో అందుబాటులో ఉంటాను. గ్రామీణులకు తాగు నీరు, రైతులకు సాగు నీరు అందించేందుకు కృషి చేస్తా. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం ప్రయత్నిస్తాను. ప్రజలు తమ సమస్యలు నేరుగా చెప్పుకునేలా కార్యాచరణ చేపడతా. ఒక్క ఫోన్ కాల్‌తో సమస్యలను తీర్చేలా ప్రయత్నిస్తా.. అని పెదకూరపాడు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్ తెలిపారు. రాజకీయాలకు కొత్త అయినా ప్రత్యర్థికి అందని రీతిలో ప్రవీణ్ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. మార్నింగ్ వాక్ పేరుతో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులను, కార్యకర్తలను, అభిమానులను కలుపుకుని వినూత్నంగా ప్రచార కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరవుతున్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలు చెపుతున్న సమస్యలను వింటున్నారు. తనను ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న భాష్యం ప్రవీణ్ వివిధ అంశాలపై ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

ప్రజా స్పందన

ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం కొత్త. ఎలా ఉంటుందో అనుకున్నా. కానీ ప్రజల్లోకి వెళ్లిన తర్వాత వారు ఎన్నో సమస్యల్లో ఉన్నారని తెలిసింది. ఊహించిన దాని కంటే ప్రజల నుంచి స్పందన వస్తోంది. వైసీపీ వారి ఇళ్లకు వెళ్లినా కూడా బాగా ఆదరిస్తున్నారు. ప్రచారానికి ఏ గ్రామం వెళ్లినా ఆ గ్రామంలో 70 శాతం మంది నా వెంట వస్తున్నారు. ప్రచారంలో యువత క్రియాశీలంగా ఉంటున్నది. చంద్రబాబు, పవన్‌కల్యాణ్, మోదీలపై నమ్మకం, అభిమానం కావచ్చు.. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత కావచ్చు తనపై ప్రజలు చూపిస్తున్న ప్రేమ మరు వలేను. యువతకు ఉద్యోగాలు కావాలన్నా, రాష్ట్రం మెరుగైన అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు రావాలంటే కూటమి ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారు.

మనస్సును కదిలించిన అంశాలు

యువత ఉన్నత విద్యను అభ్యసించడం కోసం విదేశాలకు వెళ్లేందుకు వీసాలు రాకుండా చేశారు. వారిపై అక్రమ కేసులు బనాయించడం బాధించాయి. ఉద్యోగ అవకాశాలు కోసం ఇతర ప్రాంతాలకు వెళ్ల నివ్వకుండా ఇబ్బందులు పెట్టారని తెలిసి బాధపడ్డాను.

ఆదరణ చాలాబాగుంది

కూటమిలో భాగస్వాములైన జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తల ఆదరణ చాలా బాగుంది. ప్రధానంగా పార్టీల్లో ఉన్న కాపులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ప్రోద్బలం, ఆదరణ రోజురోజుకు పెరుగుతుంది.

అభివృద్ధి శూన్యం..

ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి శూన్యం. ఐదేళ్లుగా ప్రజలకు ఒరిగిందేమీ లేదు. ఇసుక, రేషన్, లిక్కర్, మట్టి దందాలతో పాటు స్థలాల కబ్జాలు యథేచ్ఛగా చేశారు. టీడీపీ కార్యకర్తలను బెదిరించి కేసులు పెట్టించారు. నియోజక వర్గంలో ఒక్క రోడ్డు మాత్రమే వేయించారు. ఈ ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావును ఇంటికి పంపించేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారు.

ప్రస్తావిస్తున్న సమస్యలు

టీడీపీ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప నియోజకవర్గంలో ఈ ఐదేళ్లు ఎటువంటి అభివృద్ధి జరగలేదని చెప్తున్నారు. కృష్ణానది పారుతున్నా తాగు, సాగునీటికి అల్లాడుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. అధ్వానంగా ఉన్న రోడ్లను, డ్రైయినేజీ సమస్యల గురించి ప్రజలు ప్రస్తావిస్తున్నారు. సాగు నీరు అందక, పంటలు పండక నష్టపోతున్న విషయాన్ని రైతులు చెప్తున్నారు.



ఆలోచించి ఓటేయ్యండి

రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు వారసత్వ అమరావతి అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్తా. నిలిచి పోయిన వైకుంఠపురం బ్యారేజ్ పనులు అధికారంలోకి రాగానే ప్రారంభిస్తా. రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల నేపథ్యంలో అమరావతి రాజధాని కావాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా ప్రతిఒక్కరూ ఆలోచించి ఓటే య్యాలి. కూటమి అభ్యర్థులను గెలిపించాలి.

మేనిఫెస్టోపై ప్రజల స్పందన

సూపర్ - 6 పథకాలను ప్రజలు స్వాగతిస్తున్నారు. విదేశీ విద్య, ఇంటిలో ఎంత మంది చదువుకుంటే అంత మంది పిల్లలకు తల్లికి వందనం పేరుతో రూ.15 వేలు, మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంతో పాటు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం వంటి పథకాలపై స్పందన బాగుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీలకు సంక్షేమ పథకాల పునరుద్ధరణపై ఆశగా ఉన్నారు.

ఎవరు గెలిచినా మీదే గెలుపు

జిల్లా స్థాయి కూపన్ నెం.2

పాఠకుని పూర్తి పేరు : ....

దోరు నెంబరు : .... వీధి పేరు : ....

గ్రామం/పట్టణం : .... మండలం : ....

జిల్లా : .... పోస్టల్ పిన్‌కోడ్ : .... ఫోన్ నెం. ....

గుంటూరు ఉమ్మడి జిల్లాలోని ఒకొక్క అసెంబ్లీ స్థానంలో ఎవరు గెలుస్తారు అనేది, మీరు ఊహించిన అభ్యర్థి ఎదురుగా గడిలో టిక్ ✔ మార్క్ చేయండి.

నియోజకవర్గం పేరు	NDA కూటమి	YSRCP	కాంగ్రెస్	ఇతరులు
1. గుంటూరు ఈస్ట్				
2. గుంటూరు వెస్ట్				
3. తాడికొండ				
4. ప్రత్తిపాడు				
5. మంగళగిరి				
6. తెనాలి				
7. పొన్నూరు				
8. బాపట్ల				
9. రేపల్లె				
10. వేమూరు				
11. మాచర్ల				
12. గురజాల				
13. వినుకొండ				
14. చిలకలూరిపేట				
15. నరసరావుపేట				
16. పెదకూరపాడు				
17. సత్తెనపల్లి				
మొత్తం :				

కూపన్ పూర్తి చేసి వెంటనే ఈ దిగువ అడ్రస్‌కు పోస్టు ద్వారా గానీ, పర్సనల్‌గా గానీ పంపే ఏర్పాటు చేయండి

ఆంధ్రజ్యోతి కార్యాలయం : శివశంకరీ దేవాలయం దగ్గర, వెంగళాయపాలెం, గుంటూరు రూరల్ మండలం, గుంటూరు జిల్లా

5న నీట్ పరీక్ష

● గుంటూరు నగరంలో ఏడు, పొన్నూరులో ఒక కేంద్రం

గుంటూరు(విద్య), మే3: వైద్య కళాశాలల్లో ప్రవేశం కోసం నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ జాతీయ స్థాయిలో జరిగే నేషనల్ ఎలిజిబులిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్) ఈనెల 5న జిల్లాలో నిర్వహించనున్నారు. ఇందుకోసం గుంటూరు నగరంలో ఏడు కేంద్రాలు, పొన్నూరులో ఒక కేంద్రం ఏర్పాటు చేశారు. పరీక్ష మధ్యాహ్నం 2.00 నుంచి సాయంత్రం 5.20 వరకు నిర్వహిస్తారు. విద్యార్థులను కేంద్రాల్లో మధ్యాహ్నం 1.30 వరకే విద్యార్థులకు అనుమతిస్తారు పరీక్షకు ఉమ్మడి జిల్లా నుంచి 4,089 మంది విద్యార్థులు హాజరుకానున్నారని ఎన్‌టీఏ ప్రతినిధులు వెల్లడించారు. గుంటూరు నగరంలోని జేకేసీ కళాశాల, చౌడవరంలోని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల, జేకేసీ కళాశాల రోడ్డులోని కేఎల్‌పీస్కూల్, మోతడకలోని చలపతి ఇంజినీరింగ్ కళాశాల, విద్యానగర్‌లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్, బ్రాడీపేటలోని బీహెచ్ డిగ్రీ కళాశాల, శ్యామలానగర్‌లోని శ్రీవేంకటేశ్వర బాలకుటీర్, పొన్నూరులోని నాట్కో స్కూల్‌లో పరీక్షా కేంద్రాలను ఎన్‌టీఏ ఏర్పాటు చేసింది.

జంపని పొలిమేరలో

గొడుగు పాలుని శాసనస్తంభం

● జంపని గ్రామ చరిత్రగా గుర్తింపు


సదాశివరాయల నాటి వలయు వామన స్తంభ శాసనం, జంపని గొడుగు పాలుని శాసనం

వేమూరు, మే 3: గత ఆరేళ్ళ నాడు బాపట్ల జిల్లా వేమూరు మండలం జంపని గ్రామ శివారులో డొంక రోడ్డు నిర్మాణం జరుగుతున్న సందర్భంలో తవ్వకాల్లో బయటపడ్డ శాసనపు స్తంభాలను ఆంధ్రజ్యోతి గుర్తించింది. సమాచారాన్ని వార్త రూపంలో ప్రకటించడంతో పాటు శాసన చరిత్రలను అన్వేషించే వ్యక్తులకు తెలిపింది. శాసన స్తంభాలను సమీపంలో అంజనేయస్వామి మందిరం వద్ద నిలబెట్టించింది. ఇటీవల ఈ ప్రాంత పర్యటనకు విచ్చేసిన శాసన చరిత్ర అన్వేషకుడు నల్లగొర్ల వేదాద్రి, వాటి ఫోటోలను ప్రముఖ చరిత్రకారుడు స్థపతి ఈమని శివనాగిరెడ్డికి పంపారు. శివనాగిరెడ్డి శాసనపఠాన్ని చారిత్రక విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి శుక్రవారం అందులోని చారిత్రక విషయాలను ప్రకటించారు. ఈ శాసన స్తంభంలో జంపని గొడుగుపాలుని శాసనంగా రాసి ఉందని, అందులో జంపని గ్రామ చరిత్ర ఉన్నట్లుగా పేర్కొన్నారు. శాసన వివరాలను సేకరించడంలో కృషి చేసిన చౌడం పురుషోత్తం, మణిమేల శివశంకర్, రామోజు హరగోపాల్‌లకు ఈ సందర్భంగా పలువురు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.

నేడు రేపల్లెకు పవన్‌కల్యాణ్..

రేపల్లె / పొన్నూరు టౌన్, మే 3: రేపల్లెలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో శనివారం జనసేన అధ్యక్షులు కొణిదల పవన్ కల్యాణ్ వారాహి విజయభేరి సభ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉప్పూడిరోడ్డులోని హెలిప్యాడ్ వద్ద దిగి ర్యాలీగా ఎన్టీఆర్ సర్కిల్ వద్దకు చేరకుని సభలో ప్రసంగించనున్నారని తెలిపారు.

5న పొన్నూరుకు.. ఈ నెల 5న పొన్నూరులో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటనను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం సజ్జా ఫంక్షన్ హాల్ వద్ద హెలిప్యాడ్‌ను, పట్టణ ప్రధాన కూడలిలో ఎన్జీ రంగా విగ్రహం వద్ద నిర్వహించే సభా ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు.



● భానుడు.. భగభగ
● 4 డిగ్రీలు పెరిగిన ఉష్ణోగ్రత
● నరసరావుపేటలో అత్యధికంగా 46 డిగ్రీలు
● గుంటూరులో 44 డిగ్రీలను తాకిన ఉష్ణోగ్రత
● రాబోయే 48 గంటల్లో వడగాడ్పులు వీచే అవకాశం

భానుడు భగభగలాడాడు. మే నెల ఆరంభంలోనే విశ్వరూపం ప్రదర్శించడంతో ప్రజలు శారెత్తి పోతున్నారు. ఉమ్మడి గుంటూరుజిల్లా పరిధిలోని గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వారం క్రితంవరకు 40 డిగ్రీల సెల్సియస్ మధ్యనే నమోదు అవుతూ వస్తోన్న ఉష్ణోగ్రత ఒక్కసారిగా 44 డిగ్రీలకు చేరింది. గుంటూరు జిల్లాలోనూ ఉష్ణోగ్రత గణనీయంగా పెరిగింది. పల్నాడు జిల్లాలో పలు మండలాల్లో 44 నుంచి 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ డేటాలో అత్యధికంగా నరసరావుపేటలో 46 డిగ్రీల సెల్సియస్ నమోదైనట్లు వాతావరణ శాఖ బులెటిన్ విడుదల చేసింది.

గుంటూరు, మే 3 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది ఏప్రిల్ నుంచే ఎండలు ముదిరాయి. మేనెల వస్తూనే ఉచ్ఛస్థితికి చేరువ య్యాయి. మరికొద్ది రోజుల్లో రోహిణీ కార్తె ప్రారంభం కానుండగా ఇప్పుడే ఎండలు ఈస్థాయిలో మండుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచే వాతావరణం వేడెక్కడం ప్రారంభించి గంటగంటకు నిప్పుల కొలిమిలా మారిపోయింది. ఇక మధ్యాహ్నం 12 గంటల నుంచి 3.30 గంటల మధ్యన ఇంట్లో నుంచి కాలు బయటకు పెట్టలేని పరిస్థితి తలెత్తింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటిపోగా కనిష్ఠ ఉష్ణోగ్రత 30డిగ్రీల స్థాయిలో నమోదైంది. ఎయిర్‌కండీషనర్లు కూడా గదిలో ఉష్ణోగ్రతని పెద్దగా తగ్గించలేకపోతున్నాయంటే ఎండ తీవ్రత ఏస్థాయిలో ఉందో అంచనా వేయొచ్చు. మండే ఎండలకు మూగజీవాలు విలవిలలాడిపోయాయి. ఎండతాపం నుంచి శరీరాన్ని కాపాడుకునేందుకు ప్రతీ ఒక్కరూ తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

శుక్రవారం నమోదైన ఉష్ణోగ్రత (డిగ్రీలలో)	
నరసరావుపేట	46
నూజెండ్ల	45.7
వెల్దుర్తి, మాచర్ల	45.2
రొంపిచర్ల	44.7
నకరికల్లు	44.3
గుంటూరు	44
అద్దంకి	40
సంతమాగులూరు	40
యద్దనపూడి	40

వాతావరణశాఖ హెచ్చరికలు..

ప్రభుత్వం విడుదల చేసిన రాబోయే 48 గంటల వాతావరణ అంచన మేరకు అమరావతి, పెదకూరపాడుతోపాటు పల్నాడులోని పలుమండలాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. మంగళగిరి, మేడికొండూరు, ఫిరంగిపురం, ఫిరంగిపురం, ప్రత్తిపాడు, తాడేపల్లి, తాడికొండ, తెనాలి, తుళ్లూరులో ఎండ తీవ్రత పెరిగే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరించింది. అద్దంకి, అమర్తలూరు, బల్లికురవ, భట్టిప్రోలు, చెరుకుపల్లి, ఇంకొల్లు, కారంచేడు, కొల్లూరు, కొరిశపాడు, మార్టూరు, పర్చూరు, సంతమాగులూరు, చుండూరు, వేమూరు, యద్దనపూడిలో 44 డిగ్రీలకు చేరుకోవచ్చని అంచనా వేశారు.

బయటకు రావొద్దు.. జాగ్రత్త

ఎండల తీవ్రత, వడగాడ్పుల దృష్ట్యా ప్రజలు వీలైనంత వరకు ఉదయం 11నుంచి సాయంత్రం 4గంటల వరకు ఇళ్లల్లోనే ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. ఎండ దెబ్బ తగలకుండా టోపీ, గొడుగు, టవల్, కాటన్ దుస్తులు ఉపయోగించాలన్నారు. వృద్ధులు, గర్భిణులు, బాలింతలు చెవుల్లోకి వేడిగాలి వెళ్లకుండా జాగ్రత్త పడాలని సూచిస్తున్నారు. గుండెజబ్బులు, షుగర్, బీపీ ఉన్న వారు ఎండలో తిరగకూడదని స్పష్టం చేశారు. శారీరక శ్రమతో కూడిన కఠినమైన పనులను ఎండలో చేయ రాదని విపత్తుల సంస్థ ఎండీ కూర్మనాథ్ సూచించారు.

ప్రజల సంతోషమే టీడీపీ అజెండా

● లావు శ్రీకృష్ణదేవరాయలు


మాట్లాడుతున్న ఎంపీ లావు పక్కన డాక్టర్ అరవిందబాబు తదితరులు

నరసరావుపేటటౌన్, మే3: ప్రజలందరూ సంతోషంగా జీవించటమే టీడీపీ అజెండా అని, మా దృష్టి అంతా ప్రజల అభివృద్ధి, సంక్షేమంపైనే నని టీడీపీ నాయకులు అన్నారు. శుక్రవారం నరసరావుపేట పట్టణంలోని 30, 31. 32. 33. 34 వార్డులలో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలను ఇబ్బంది పెట్టేవిధంగా మా పాలన ఉండదని, నరసరావుపేట పట్టణ రూపురేఖలు మారుస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల జీవితాలలో వెలుగురేఖలు నింపుతామని, ఎన్నికల సమీపంలో ఉన్నందున ప్రతి ఒక్కరు సైన్యంలా పనిచేయాలన్నారు. నరసరావుపేట మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్ళే బాధ్యతను డాక్టర్ చదలవాడ అరవిందబాబు, జనసేన రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలాని అందరం కలిసి తీసుకుంటామని వెల్లడించారు. ప్రతీ గ్రామంలో, వార్డులలో సైడ్ కాలువలు, డ్రెయినేజ్ వ్యవస్థ, తాగునీటి సమస్యను పరిష్కరించడానికి ప్రణాళికను కూడా సిద్ధం చేసుకున్నామన్నారు. ఉమ్మడి కూటమి తీసుకురాబోతున్న సూపర్ సిక్స్ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాయని అన్నానరు. ముస్లింలు ఏ అపోహలు పెట్టుకోవద్దని, ఎన్ఆర్‌సీ, 4శాతం రిజర్వేషన్ మీద కూటమి అండగా నిలబడుతుందన్నారు. నరసరావుపేట గడ్డమీద తెలుగుదేశం జెండా ఎగిరేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో జనసేన రాష్ట్రకార్యదర్శి సయ్యద్ జిలాని, టీడీపీ, జనసేన, బీజేపీ అభిమానులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.


టీడీపీలో చేరిన కత్తి చలమరాజు తదితరులతో యరపతినేని

టీడీపీలోకి వైసీపీ లీగల్ సెల్ కన్వీనర్..

గురజాలటౌన్, మే 3: గురజాలలో వైసీపీకి మరో షాక్ తగిలింది. శుక్రవారం పిడుగురాళ్లలోని టీడీపీ కార్యాలయంలో వైసీపీ లీగల్ సెల్ కన్వీనర్ కత్తి చలమరాజు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారు. చలమరాజు ఆధ్వర్యాన 19వ వార్డు కౌన్సిలర్ కత్తి రామాదేవి రవిబాబు, కుక్కమూడి ఏసురత్నం, కత్తి దానం, అట్లూరి చిన్ని ఆదూరి ప్రవీణ్, పులిగుజ్జు రవికిరణ్, బంక కోటేశ్వరరావులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి యరపతినేని పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, కత్తి ప్రసంగి, మాజీ ఎంపీటీసీ శరమాళ్ల హనుమంతురావు, కుక్కమూడి కల్యాణ్, కోటి తదితరులు పాల్గొన్నారు.


సంఘు నేతలతో కలిసి కరపత్రాలు విడుదల చేస్తున్న మనోహర్

మాదిగలకు ద్రోహం చేసిన వైసీపీ

● మాదిగల కుల సంఘ జేఏసీ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు మాదిగ

తెనాలి రూరల్, మే 3: మాదిగలను అన్ని విధాలుగా వంచనచేసిన వైసీపీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికలో గద్దెదించి ఉమ్మడి పార్టీల అభ్యర్థులను గెలిపించాలని మాదిగ కుల సంఘాల జేఏసీ అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ పీఏసీ చైర్మన్, తెనాలి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌ను కలిసి మద్దతు ప్రకటించి కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు నవరత్నాల పేరు మీద దారి మళ్లించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాదిగలకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు. ఎస్సీలు కలలు కంటున్న వర్గీకరణ బిల్లు సాధించాలంటే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. దళిత వర్గాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చెట్టే రాజు మాట్లాడుతూ దళిత ఓట్లతో గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి దళితుల అభ్యున్నతిని కుంటుపరిచి, దళితులపై దాడులకు పాల్పడుతూ వారి శవాలను డోర్ డెలివరీ చేసిన హంతకులకు అండగా నిలిచి దుర్మార్గంగా వ్యవహరించారని విమర్శించారు. చర్మకార సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేజెండ్ల సుబ్బారావు, బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం నాగేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొవెరపు కోటేశ్వరరావు మాదిగ, డీపీఎఫ్ తెనాలి మండల అధ్యక్షుడు సుద్ధపల్లి శశికిరణ్ తదితరనాయకులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ హత్యకేసులో

ముగ్గురికి జీవిత ఖైదు

రెంటచింతల, మే 3 : మండలంలోని పశర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ చింతమళ్ల పెద వెంకటేశ్వర్లు హత్య కేసులో ముగ్గురు వ్యక్తులకు జీవిత ఖైదు విధిస్తూ గుంటూరు 5వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కె.నీలిమ శుక్రవారం తీర్పు ఇచ్చినట్లు ఎస్ఐ కేవీ నారాయణరెడ్డి తెలిపారు. ఈ ఘటన 2015 సెప్టెంబరు 18న వినాయక నిమజ్జనం అనంతరం జరిగిన ఘర్షణలో ఈ హత్య చోటు చేసుకుంది. మొదటి నిందితుడు దాసి మల్లికార్జునరావుకు యావజ్జీవ శిక్షతో పాటు రూ.15 వేలు జరిమానా, 2, 3వ నిందితులైన దొడ్డా బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లుకు యావజ్జీవ శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా, 6వ, 8వ ముద్దాయిలైన దాసి బాలసైదులు, సాయి కుమార్‌లకు 4 సంవత్సరాల శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించారు. మిగిలిన 9 మందిపై నమోదైన కేసును కొట్టివేస్తూ తీర్పునిచ్చారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా 5వ ఏడీజె కోర్టుకు చెందిన పల్లపు కృష్ణ వ్యవహరించగా అప్పటి గురజాల రూరల్ సీఐ అలహరి శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.

మద్యం కేసులో వైసీపీ నేత అరెస్టు

నరసరావుపేట లీగల్, మే 3: అక్రమంగా మద్యం తరలిస్తున్న పట్టణానికి చెందిన 8వ వార్డు మాజీ కౌన్సిలర్, వైసీపీ నేత షేక్ సత్తార్‌ను నరసరావుపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిబ్బంది శుక్రవారం సాయంత్రం అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి మద్యంతో పాటు ఓ వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నామని సీఐ బి.నయన తార తెలిపారు. ఈ కేసుకు సంబంధించి నాగశేషు అనే మరో వ్యక్తిని కూడా అరెస్టు చేశామని తెలిపారు. నిందితుల వద్ద నుంచి 16 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు.


గ్రామానికి చేరిన ఆత్మకూరు టీడీపీ నేతలు, కార్యకర్తలు

సొంతూరుకు ఆత్మకూరు టీడీపీ నేతలు

దుర్గి, మే 3: మండలంలోని ఆత్మకూరుకు చెందిన టీడీపీ నేతలు 2019 ఎన్నికల అనంతరం గ్రామం వదిలి వెళ్లిపోయారు. వైసీపీ దాడులు, పోలీసుల వేధింపులు తాళలేక గ్రామం వదిలి టీడీపీకి చెందిన 90 కుటుంబాలు వేరే గ్రామాల్లో నివసిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని పోలీసులు చర్చలు జరిపి అండగా ఉంటామని హామీనిచ్చి శుక్రవారం సొంత గ్రామానికి తీసుకొచ్చారు. వైసీపీ, టీడీపీ నేతలను పిలిపించి సంధి కుదిర్చారు. సీఐ చినమల్లయ్య మాట్లాడుతూ అన్నదమ్ముల్లా అందరూ కలిసిమెలిసి ఉండాలని, రాజకీయ నేతల మాటలు నమ్మి కుటుంబాలను రోడ్డు పాలు చేసుకోవద్దని అన్నారు. ఎవరైనా సమస్యలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సీఆర్పీఎఫ్ బలగాలు పహారా కాస్తాయని, స్వేచ్ఛగా ఓటు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కోటయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.


వంగవీటి రాధాను సన్మానిస్తున్న పెమ్మసాని, గల్లా మాధవి, డేగల ప్రభాకర్

బటన్ నొక్కి అలసిన జగన్‌ను ఇంటికి పంపిద్దాం

● కాపు సామాజిక వర్గానికి వంగవీటి రాధా పిలుపు
● పవన్‌లాగే నేను కూడా ప్రజలకోసం వచ్చా: పెమ్మసాని

గుంటూరు, మే 3(ఆంధ్రజ్యోతి): 'బటన్ నొక్కినొక్కి జగన్ అలిసిపోయాడు.. ఈనెల 13న మనం బటన్ నొక్కి ఆయనను ఇంటికి పంపుదాం' అంటూ టీడీపీ స్టార్ క్యాంపెయినర్ వంగవీటి రాధా పిలుపునిచ్చారు. గుంటూరు వివాహ కన్వెన్షన్ సెంటర్లో ఎన్డీఏ కూటమి కాపు నేతల సమావేశం శుక్రవారం జరిగింది. ఈసమావేశంలో వంగవీటి రాధాకృష్ణ, గుంటూరు పార్లమెంటు కూటమి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, పశ్చిమ అభ్యర్థి గల్లా మాధవి, నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ పాల్గొన్నారు.

సమావేశంలో వంగవీటి రాధా మాట్లాడుతూ మన ప్రాంతాన్ని మనం కాపాడుకోవటం మన చేతుల్లో ఉంది. అందుకోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన కోరారు. కులాన్ని స్వార్థం కోసం వాడుకుని పదవులు పొందితే అవి కొంతకాలమే వుంటాయని, వంగవీటి రంగా ప్రజలకోసం నిలబడడంవల్లే ప్రజల గుండెల్లో నిలిచిపోయా రన్నారు. ఓట్లు చీలకూడదన్న తన మాటకు కట్టుబడి పవన్ తక్కువ సీట్లు తీసుకున్నారన్నారు. జగన్‌రెడ్డి 'సిద్ధం' అంటే జనసైనికులు'సై' అంటున్నార న్నారు. కూటమి అభ్యర్థులను గెలిపించే బాధ్యత అందరం తీసుకుందామ న్నారు. గుంటూరు సమస్యలను గల్లా జయదేవ్ పార్లమెంటులో వినిపించారు. ఇప్పుడు పెమ్మసాని చంద్రశేఖర్ ముందుకువచ్చారు. ఆగిపో యిన అమరావతి నిర్మాణం ముందుకు సాగాలంటే పెమ్మసాని గెలవాలి. గుంటూరు పశ్చిమ నుంచి పోటీ చేస్తున్న పిడుగరాళ్ల మాధవిని గెలిపించాలి అని ఆయన చెప్పారు. ప్రత్తిపాడు నుంచి పోటీ చేస్తున్న విశ్రాంత ఐఏఎస్ బూర్ల రామాంజనేయులును అత్యధిగ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసర ముందని అన్నారు. అమరావతే రాజధానిగా ఉండాలన్న నినాదాన్ని ప్రపంచ మంతా చాటాలని చెప్పారు. 'చేయి చేయి కలుపు.. చేజారదు గెలుపు అన్న వంగవీటి రంగా మాటలు గుర్తు చేస్తూ.. కూటమి గెలుపుకు అందరూ ఐక్యంగా నిలవాలని కోరారు. మీరు చూపించే అభిమానం ఈనెల 13న ఓటురూపంలో ఉండాలని అన్నారు.


కాపుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ పెమ్మసాని

పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ భావజాలం తనకు బాగా నచ్చిందని, తనకెంతో ఇష్టమని అన్నారు. 'ఆయన ప్రజల కోసం వచ్చారు. నేను కూడా అందుకే వచ్చాను. నీతి, నిజాయతి ఉన్న ఎవరికైనా ఆవేశం ఉంటుంది. అందుకే మేం కలిశాం' అన్నారు. అన్ని కులాల వారితో కలిసి పనిచేయటం వల్లే ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. వంగవీటి రంగా కుమారుడు రాధా మంచి ఆశయంతో టీడీపీలో కొనసాగుతున్నారని, కూటమి గెలుపుకు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. విడదల రజిని ఒక్కసారికే విపరీతమైన వ్యతిరేకత మూటగట్టుకున్నారన్నారు. మంత్రిగా విపరీతమైన అవినీతి చేసి.. ఆ డబ్బుతో గెలవాలని చూస్తున్నారన్నారు. ఓటమి భయంతోనే జగన్ కాపులకు సీట్లిచ్చారని విమర్శించారు. జగన్‌వద్ద ఉండాలంటే ఆత్మాభిమానం చంపుకుని పనిచేయాలని, స్వాభిమానం వున్నవారు ఆయనవద్ద ఉండలేరని చెప్పారు. కులం కాకుండా గుణం చూసి ఓట్లు వేయాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో వడ్డాణం హరిబాబు, టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు, కాపు నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


వైసీపీని వీడి టీడీపీలో చేరిన వారితో ప్రత్తిపాటి పుల్లారావు

ఐదేళ్లలో ప్రజా పంపిణీ వ్యవస్థ నాశనం

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, మే 3: పొరపాటున ఎవరైనా వైసీపీకి ఓటు వేసి జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి ఐతే రాష్ట్రంలో ప్రజా పంపిణీ పెను ప్రమాదంలో పడినట్లేనని మాజీ మంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు వార్డుల నుంచి అధికార వైసీపీ నేతలు పెద్ద ఎత్తున టీడీపీలో చేరారు. 27వ వార్డులో షేక్ యాసిన్, సన్ని, ఇంతియాజ్ ఆధ్వర్యంలో 80మంది, 28వవార్డు నుంచి శీలం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాపు కులానికి చెందిన నలుగురు ముఖ్య నాయకులతో పాటు వారి అనుచరులు, మల్లెల రాజేష్ నాయుడు, గుంజి వీరాంజనేయులు ఆధ్వర్యంలో 13, 17 డివిజన్‌ల నుంచి 20 ఎస్సీ కుటుంబాలు, 38వ వార్డు వైఎస్ఆర్ కాలనీకి చెందిన 20 ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు, 29వ డివిజన్‌లో షేక్ కరిముల్లా ఆధ్వర్యంలో నాలుగు కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో వారందరికీ ప్రత్తిపాటి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ళ పాలనలో పౌర సరఫరాల వ్యవస్థను సర్వనాశనం చేశారని ధ్వజ మెత్తారు. అనేక మార్గాల్లో గ్రామాల్లో, పట్టణాల్లో లక్షల తెల్లకార్డులు తొలగించారని, తద్వారా ప్రభుత్వ పథకాలకు ప్రజలను దూరం చేసేందుకు కుట్ర పన్నారని దుయ్యబట్టారు. సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ కానుకలు ఎత్తివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులు మారాలంటే కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకు రావాలని, సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శ్రీకృష్ణ దేవరాయలను మంచి మెజార్టీతో గెలిపించాలని ప్రత్తిపాటి కోరారు.



ఎమ్మెల్యే గోపిరెడ్డికి హారతి ఇస్తున్న అంగన్ వాడీ వర్కర్ భాగ్యలక్ష్మి, ఎమ్మెల్యేను సత్కరిస్తున్న డ్వాక్రా సీసీ నక్షత్రం

ఎన్నికల కోడ్ ఉల్లంఘన

నరసరావుపేట అర్బన్,మే3: మండలంలోని అన్నవరం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన కూడదని ఎన్నికల కమిషనర్ ఆదేశాలు జారీచేసినా పలువురు పట్టిపట్టనట్టు వ్యవహరిస్తున్నారు. అన్నవరం గ్రామానికి చెందిన డ్వాక్రా సీసీ నక్షత్రం, అంగన్ వాడీ వర్కర్ భాగ్యలక్ష్మిలు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒకరు ఎమ్మెల్యేను సన్మానించగా మరొకరు ఆయనకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు.

మూడు ముక్కలాటతో అమరావతి నిర్వీర్యం

● 1599వ రోజుకు చేరుకున్న ఆందోళనలు


వెంకటపాలెం శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

తుళ్లూరు, మే3: జగన్‌రెడ్డి మూడు ముక్కలాటతో రాష్ట్ర రాజధాని అమరావతి నిర్వీర్యం అయ్యిందని, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు పెట్టి రాష్ట్ర ప్రజల ఆస్తులకు టెండర్ పెట్టాడని, వైసీపీకి ఓటు వేస్తే మీ ఆస్తులు మీ చేతిల్లో ఉండవని రాజధానికి భూములు త్యాగం చేసిన రైతులు ఆరోపించారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుంచి చేస్తున్న ఆందోళనలు శుక్రవారం నాటికి 1599వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు. ఒక్క ఛాన్స్‌తో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారన్నారు. అన్నీ వ్యవస్థలు వైసీపీ ప్రభుత్వంలో నిస్తేజం అయ్యాయన్నారు. మూడు రాజధానులని రాష్ట్రం ఏ విధంగా అధోగతి పాలైందో ఓటర్లు గమనించాలన్నారు. విజనరి ఉన్న నాయకుడు సీఎం కావాలన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు రాజధాని 29 గ్రామాల్లో రైతుల ఆందోళన కొనసాగింది.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.50 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	142, 151,162
చికెన్ విత్ స్కిన్	274.00
చికెన్ స్కిన్ లెస్	284.00

65,876 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, మే 3 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు శుక్రవారం 50,957 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 65,876 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 48,249 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	9000	18500
నెంబరు. 5	9000	13000
273	10000	11000
341	8500	18000
4884	9000	14000
సూపర్ 10	16000	16000
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	20000
బ్యాడిగి	9000	17000
దేవనూరు డీలక్స్	9000	16000
తెల్లకాయలు	5000	11000

పల్నాడు వార్తలు


వైసీపీని వీడి టీడీపీలో చేరిన వారితో బ్రహ్మారెడ్డి

వైసీపీ వస్తే ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదు

● మాచర్ల నియోజకవర్గ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి

కారంపూడి, మే 3: మళ్లీ పొరపాటున వైసీపీ గెలిస్తే ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదని, భూములన్నీ జగన్ ఖాతాలోకి వెళ్లిపోతాయని మాచర్ల నియోజకవర్గ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని లక్ష్మీపురం, మిర్యాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ చట్టం ప్రజల ఆస్తులకు చాలా నష్టం కలిగిస్తుందని, ఓటు వేసే ముందు ఈ విషయాన్ని ప్రజలు గమనించి వేయాలని కోరారు. నియోజకవర్గంలో రౌడీయిజం, దౌర్జన్యం, అరాచకాలు పెరిగిపోయాయని, వాటిని అరికట్టాలంటే టీడీపీని గెలిపించుకోవాలని అన్నారు. మీ ఆస్తులకు రక్షణగా ఉంటానని, ఐదేళ్లు మీకు సేవకుడిగా మెలుగుతానని బ్రహ్మారెడ్డి అన్నారు. హత్యా రాజకీయాలు ప్రోత్సహించిన మాచర్ల ఎమ్మెల్యేకు నియోజకవర్గం అభివృద్ధి పట్టదన్నారు. 15 ఏళ్లు ఎమ్మెల్యేగా చేసిన రామకృష్ణారెడ్డి నియోజకవర్గానికి చేసిందేముందని ప్రశ్నించారు. పోలీస్ వ్యవస్థను చేతిలో పెట్టుకొని ఇష్టానుసారంగా వ్యవహరించారన్నారు. ఈ దఫా ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, మాజీ ఎంపీపీ జాస్తి గంగారావు, దోర్నాల నాగిరెడ్డి, చప్పిడి రాము, కటికల బాలకృష్ణ, పంగులూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

జూలకంటి శోభారాణి ఎన్నికల ప్రచారం

టీడీపీకి ఓటు వేసి గెలిపిస్తే ఐదేళ్లు మీకు సేవకులుగా పని చేస్తామని కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి సతీమణి శోభారాణి అన్నారు. శుక్రవారం స్థానిక తోటబజారులో కాపు సామాజికవర్గ సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ పర్యాయం కాపులంతా కూటమి అభ్యర్థిని బలపరుస్తున్నామని హామీనిచ్చారు.


కారంపూడి మండలం శిరిగిరిపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న శోభారాణి

కారంపూడి మండలంలోని ఇనుపరాజుపల్లెలో బ్రహ్మారెడ్డి తనయుడు నాగార్జున రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సూపర్ 6 పథకాలను వివరించారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బ్రహ్మారెడ్డిని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో గోళ్ల సురేష్ యాదవ్, నున్నా జనార్థన్, రామయ్య, గుర్రపుపాల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి: మండలంలోని శిరిగిరిపాడులో తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డితో కలిసి జూలకంటి శోభారాణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సూపర్ 6 పథకాలను వివరించారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి బ్రహ్మారెడ్డిని గెలిపించాలని కోరారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు..

మాచర్లటౌన్: నియోజకవర్గ పరిధిలోని వైసీపీ నేతలు శుక్రవారం ఆ పార్టీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలోని తన నివాసంలో కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కొత్తపల్లికి చెందిన 15 కుటుంబాలు, వెల్దుర్తి మండలం శ్రీరాంపురంతండాకు చెందిన 15 ఎస్సీ కుటుంబాలు, రెంటచింతల మండలం తుమృకోటకు చెందిన 15 బీసీ కుటుంబాలు, పాలువాయికి చెందిన 10 బీసీ కుటుంబాలు టీడీపీలో చేరారు.


ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నేతలు

బ్రహ్మారెడ్డికి ఎమ్మెల్యేగా ఒక్క అవకాశమివ్వండి

● ఆర్యవైశ్యులు, టీడీపీ నేతల ఇంటింటి ప్రచారం

రెంటచింతల,మే 3 : మాచర్ల నుంచి కూటమి తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న జూలకంటి బ్రహ్మారెడ్డికి ఒక్కసారి అవకాశమిచ్చి అసెంబ్లీకి పంపాలని, అప్పుడు మాచర్లలో ప్రజారంజకమైన పాలన వస్తుందని ఆర్యవైశ్యులు, ఎంపీ లావు టీం సభ్యులు, స్థానిక టీడీపీ నేతలు అన్నారు. శుక్రవారం వారు పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కిరాణా దుకాణాలు, శివాలయం, తహసీల్దార్ కార్యాలయం, సుబ్బన్న తోట, అంతోని వారి కాలని, మాన్యం, ఉప్పస్తంభాల సెంటర్ తదితరప్రాంతాల్లో పర్యటించి ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయలును, ఎమ్మెల్యేగా బ్రహ్మారెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్గానికి చెందిన నాళం పెదబాబు,రెంటాల అంజి,కొత్త గోపాలరావు,టీడీపీ టౌన్ అధ్యక్షులు రాజారెడ్డి,సుమంత్‌రెడ్డి,రాజ్‌కుమార్,రామకృష్ణ,లక్ష్మారెడ్డి,కాయితి రవి,ఎనిగండ్ల రమేష్,దానయ్య,సిల్వరాజ్, అచ్చయ్య, శ్రీను, బుజ్జి, థామస్, శౌరిరెడ్డి, ఇన్నారెడ్డి, సాగర్ పాల్గొన్నారు.


ఉచిత గ్యాస్ సిలిండర్ పథకంపై వివరిస్తున్న యాగంటి

బ్రహ్మారెడ్డి గెలుపు.. మాచర్ల అభివృద్ధికి మలుపు

● ఎన్నికల ప్రచారంలో టీడీపీ నేతలు

మాచర్ల రూరల్, మే 3: కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి గెలుపు మాచర్ల అభివృద్ధికి మలుపు అని టీడీపీ సీనియర్ నేత, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. పట్టణంలో 53, 54 పోలింగ్ బూత్‌ల పరిధిలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ 6 పథకాలపై ప్రజలకు వివరించారు. ప్రధానంగా మహిళలకు యేడాదికి మూడు 3 ఉచిత గ్యాస్ సిలిండర్లపై అవగాహన కల్పించారు. బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమవుతుందన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, చంద్రబాబు నాయుడును మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకొని రాష్ట్రం అభివృద్ధి చేసుకుందామన్నారు. కూటమి అభ్యర్థులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, బ్రహ్మారెడ్డిలను భారీ మెజార్టీలతో గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో గాజుల చిన వీరాంజనేయులు, తిక్కా కొండలు, దుర్వాకుల ప్రసాద్, బొట్టు కోటేశ్వరరావు, గుత్తికొండ సత్యనారాయణరెడ్డి, కోమటి వీరేశ్వరరావు, ఉప్పుతోళ్ల వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి ఈశ్వరయ్య, భవానీబాయి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ నగదుకు కోత..

● గతంలో లోన్ బకాయి ఉందంటూ రూ.2500 జమ

రెంటచింతల,మే 3: బ్యాంకుల ద్వారా పింఛన్ల పంపిణీతో లబ్ధిదారులకు ఊహించని పరిణామం ఎదురైంది. పింఛన్‌దారుల్లో కొందరు గతంలో బ్యాంక్ రుణాలు తీసుకున్నవారు ఉన్నారు. పింఛన్ నగదు కోసం శుక్రవారం వారు బ్యాంకుకు వెళ్లగా బ్యాంకు అధికారులు రూ. రూ.2500 జమ చేసుకొని రూ.500 వారి చేతిలో పెట్టారు. ఇందేం టని లబ్ధిదారులు అడుగగా, గతంలో తీసుకున్న లోన్‌కు సంబంధించి రూ.2500 జమ చేసుకున్నామన్నారు. దీంతో ఇక చేసేదేమీ లేక రూ. 500లు తీసుకొని తీవ్ర నిరాశతో ఇంటి ముఖం పట్టారు. మండలంలో 7101 మంది లబ్ధిదారులుండగా 3వ తేదీ వచ్చినప్పటికీ సగం మంది కూడా పింఛన్లు పొందలేదు.

ఎండ తీవ్రతకు వృద్ధురాలు మృతి..

బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు మలబంటి తులశమ్మ(70) 2013 నుండి పింఛన్ తీసుకుంటుంది. ఈనెల బ్యాంక్‌కు పింఛన్ జమ చేయడంతో గురువారం బ్రాహ్మణపల్లిలోని చైతన్య గ్రామీణ బ్యాంక్‌కు వెళ్లింది. అక్కడ అధికసమయం వేచి ఉండటంతో తీవ్ర అస్వస్థతకు గురైంది. అనంతరం ఇంటికి వచ్చిన తులశయ్మ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందింది.

అభివృద్ధి ప్రదాత చంద్రబాబు

● పెదకూరపాడు కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్
● ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక ప్రజలతో మమేకం..

పెదకూరపాడు, మే 3 : వైసీపీ అరాచక పాలనతో అంధకారంలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని మళ్లీ గాడినపెట్టాలంటే అభివృద్ధి ప్రదాత, విజనరీ నేత అయిన నారా చంద్రబాబునాయుడు ద్వారానే సాధ్యమవుతుందని పెదకూరపాడు నియోజకవర్గ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా భాష్యం ప్రవీణ్ 'గుడ్ మార్నింగ్ పెదకూరపాడు' కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి వెళ్ళి కూటమి అధికారంలోకి వచ్చాక అమలు చేసే పథకాలను గురించి వివరించారు. స్థానిక రామాలయం వద్ద ఉన్న మహా లక్ష్మమ్మ చెట్టు అరుగుపై కూర్చొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సైకిల్‌గుర్తుపై ఓటువేసి అసెంబ్లీ అభ్యర్థి అయిన తనకు, పార్లమెంట్ అభ్యర్థి అయితన లావు శ్రీకృష్ణదేవరాయలను గెలిపించాలని కోరారు. అనంతరం స్థానిక వైసీపీ నేత షేక్ నన్నేబచ్చే, మరికొందరు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరగా ప్రవీణ్ వారికి పసుపు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన వెంట జీడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఎన్‌వీవీఎస్ వర ప్రసాదు, మండల టీడీపీ అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్, మండల టీడీపీ నేతలు బాష్యం ఆంజనేయులు, గల్లా బాబూరావు, బెల్లంకొండ రామగోపాలరావు, సర్పంచ్ గుడిపూడి రాజు, పమిడిపల్లి వెంకటేశ్వర్లు, షేక్ ముంతాజ్, బండారు నవీన్, గోగులపాటి కామేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షుడు వెంకటచలపతిరావు, వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భాష్యం ప్రవీణ్ సమీక్షంలో చేరికలు..

క్రోసూరు : మండలంలోని ఎర్రబాలెంలో భాష్యం ప్రవీణ్ ఎన్నికల ప్రచారం నిర్వహిరు. ఈ సందర్భంగా గ్రామంలోని వైసీపికి చెందిన 45 కుటుంబాల వారు ప్రవీణ్ సమక్షంలో టీడీపీలో చేరారు. వీరిలో మాజీ ఎంపీటీసీ, వైసీపీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కే రామాంజనేయులు, వైసీపీ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పీ.మాణిక్యాలరావు, వైసీపీ సీనియర్ నేత జెర్రిపోతు కోటయ్య, మాజీ వార్డుమెంబరు అమరేశ్వరపు కోటేశ్వరరావు, ఏపూరి రామాంజనేయులు టీడీపీలో చేరారు. వీరికి ప్రవీణ్ పసుపు కండువాలు కప్పి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు.


పెదకూరపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న భాష్యం ప్రవీణ్

పాటిబండ్లలో భాష్యం లావణ్య ఎన్నికల ప్రచారం

మండలంలోని పాటిబండ్ల గ్రామంలో శుక్రవారం భాష్యం ప్రవీణ్ సతీమణి లావణ్య ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పొలాల్లో పని చేస్తున్న ఉపాధి హామి కూలీలను కలసి రానున్న ఎన్నికల్లో భాష్యం ప్రవీణ్‌కు సైకిల్‌గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు ఏరువ బాలిరెడ్డి, పాటిబండ్ల రాజారత్నం పాల్గొన్నారు.

మండలంలోని 75 తాళ్ళూరులో పనులు నిర్వహిస్తున్న ఉపాధి కూలీలను భాష్యం ప్రవీణ్ కుమారుడు అఖిల్ కలిశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకొని, సూపర్ 6 పథకాను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ సోదరుడు నవీన్, ఆయన సతీమణి దీప్తి, శివరంజని పాల్గొన్నారు.

అమరావతి : మండల పరిధిలోని మునగోడు, మల్లాది గ్రామాల్లో భాష్యం ప్రవీణ్ స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి మ్యానిఫెస్టోతో చేకూరే సంక్షేమం, లబ్ధిని ప్రజలకు వివరించారు. మండల పరిధిలోని వైకుంఠపురం గ్రామంలో భాష్యం లావణ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సైకిల్‌గుర్తుపై ఓటువేసి భాష్యం ప్రవీణ్‌ను, లావు శ్రీకృష్ణదేవరాయలును గెలిపించాలని కోరారు.


పార్టీలోచేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న భాష్యం ప్రవీణ్


మునగోడులో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న భాష్యం ప్రవీణ్

భూహక్కు చట్టంతో ప్రజల ఆస్తులకు ఎసరు

● మేల్కోకుంటే ఇక ఏమీ మిగలవు..
● ఉమ్మడి అభ్యర్థి యరపతినేని, ఎమ్మెల్సీ జంగా

పిడుగురాళ్ల, మే3: భూహక్కు (ల్యాండ్ టైటిలింగ్) చట్టంతో ప్రజల ఆస్తులకు ఎసరు పెట్టేందుకు వైసీపీ ప్రభుత్వం పూనుకుందని, అప్రమత్తం కాకుంటే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని గురజాల నియోజకవర్గ కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు ప్రజలను హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని 13, 14 వార్డులకు చెందిన వైసీపీకి చెందిన పలువురు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారు. ఈకార్యక్రమంలో యరపతినేనితో పాటు ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యరపతినేని మాట్లాడుతూ ల్యాండ్ టైటలింగ్ చట్టం వలన జరిగే నష్టాలను గురించి వివరించారు. అలాగే వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి నిరోధక, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, రానున్న ఎన్నికల్లో టీడీపీ కూటమిని గెలిపించాలని కోరారు. కూటమి మేనిఫెస్టోలోని అంశాలను వివరించారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ వైసీపీలో సామాజిక న్యాయం నేతి బీరకాయ చందమేనని ఎద్దేవా చేశారు. టీడీపీలో బీసీలకు అన్నివిధాలా న్యాయం జరుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా శ్రీకృష్ణదేవరాయలుకు, ఎమ్మెల్యే అభ్యర్థిగా యరపతినేని శ్రీనివాసరావుకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

టీడీపీలో చేరికలు.. పిడుగురాళ్ల పట్టణంలోని 13, 14 వార్డులకు చెందిన బత్తుల వెంకటేశ్వర్లుతో పాటు మరో 50 కుటుంబాలు, పట్టణ ఫ్రెండ్స్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్‌కు చెందిన 40 కుటుంబాల వారు, దాచేపల్లి మండలంలోని శ్రీనగర్, దాచేపల్లికి చెందిన మరో 50 కుటుంబాలకు పైగా వైసీపీని వీడి టీడీపీలో చేరారు. పిడుగురాళ్ల పార్టీ కార్యాలయంలో జూలకల్లు ఎస్సీ కాలనీకి చెందిన పలువురు ఎన్.ధనుంజయరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. దాచేపల్లి మండలం నడికూడిలోని ఎస్సీ, బీసీ సామాజికవర్గాలకు చెందిన కోసూరు ఫ్యూజన్, బండ్ల దేవదాసు, బత్తుల కృష్ణ, చల్లా రవితో పాటు మరికొందరు టీడీపీలో చేరటం జరిగింది. ఈ కార్యక్రమాలలో జడ్‌పిటిసి వెంకట కోటయ్య, సుతారు నాగమల్లేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.


టీడీపీలో చేరినవారితో యరపతినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ జంగా

యరపతినేని సతీమణి నాగమణి ప్రచారం..

యరపతినేని శ్రీనివాసరావు సతీమణి నాగమణి శుక్రవారం పట్టణంలోని 3, 4 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, మహిళలకు ప్రత్యేక రక్షణ, 50 ఏళ్లకే రూ.4 వేల పింఛన్ పథకాలను వివరించారు.

మాచవరం మండలంలో యరపతినేని ప్రచారం..

మాచవరం: మండలంలోని గోవిందాపురం, మోర్జంపాడు గ్రామాలలో యరపతినేని శ్రీనివాసరావు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయాగ్రామాల్లో యరపతినేని మాట్లాడుతూ పోలింగ్‌కు కేవలం వారంరోజులు మాత్రమే వుందని, అందరూ కలిసికట్టుగా పనిచేసి సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా శ్రీకృష్ణదేవరాయలును గెలిపించాలని కోరారు. మోర్జంపాడు గ్రామంలో సుమారు రూ. 20 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. బుగ్గమల్లేశ్వరస్వామి దేవాలయాన్ని ఎవరు అభివృద్ధి చేశారో మీ అందరికీ తెలుసునన్నారు. మోర్జంపాడు గ్రామంలో కొనసాగుతున్న లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని మరి కొన్ని గ్రామాలకు పొడిగించనున్నట్లు రైతులతో అన్నారు. కూటమి మేనిఫెస్టోతో అన్నివర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. కార్యక్రమాలలో జంగా వెంకటకోటయ్య, జమ్మిగుంపుల వెంకటేశ్వర్లు, డాక్టర్ వున్నం నాగమల్లికార్జునరావు, దున్నా చెన్నయ్య చౌదరి, యడ్లపల్లి రామారావు, యామని రాంబాబు, గడిపూడి శ్రీకాంత్, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.


మోర్జంపాడులో గజమాలతో యరపతినేనిని సత్కరిస్తున్న గ్రామస్థులు


మోర్జంపాడులో ఎన్నికల ప్రచార సభకు హాజరైన మహిళలు, ప్రజలు

రాక్షస పాలనను సాగనంపుదాం

● టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మధుబాబు

దుర్గి, మే 3: టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు ఐక్యంగా ఉండి రాక్షస పాలనను రాష్ట్రం నుంచి సాగనంపే సమయం ఆసన్నమైందని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల మధుబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన దుర్గిలోని జనసేన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా అరాచకాలు, దౌర్జన్యాలు, గూండాయిజం, ఆక్రమణలు, దోపిడీలు తప్ప అభివృద్ధి, సంక్షేమం అన్నవి కానరావన్నారు. సీఎం జగన్‌రెడ్డి ఏకపక్ష నిర్ణయాలతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా మార్చారన్నారు. గాడి తప్పిన రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే ఈ ఎన్నికల్లో కూటమిని గెలిపించాలని అన్నారు. ప్రశాంతమైన పల్లెల్లో కొందరు స్వార్థంలో సమస్యలు సృష్టిస్తున్నారన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు సిబ్బంది నిష్పక్షపాతంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి పులిహరి, టీడీపీ నేత జానకి రామయ్య, సూరె వెంకటేశ్వర్లు, సింగు నాగేశ్వరరావు, రుద్రాల రవి, కటకం భువన్నారాయణ, సూరె బాలసుబ్బారావు, కోపూరి రామచంద్రయ్య, గుంటి సీతారామయ్య, పగడాల చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రతకు పెద్దపీట

● టీడీపీ పల్నాడుజిల్లా పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్

అచ్చంపేట, మే 3 : కూటమి ప్రభుత్వంలో మహిళల భద్రతకు పెద్దపీట వేస్తామని టీడీపీ పల్నాడుజిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శుక్రవారం రాత్రి మహిళా గ్రూపు లీడర్ బండి పద్మజ ఆధ్వర్యంలో మహిళల ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ మహిళల జీవితాల్లో మార్పు రావాలని, మహిళలకు న్యాయం చేయగలిగే సత్తా టీడీపీకి మాత్రమే ఉందన్నారు. కొద్ది రోజుల్లోనే కూటమి ప్రభుత్వం వస్తుందని, జిల్లాలో ఎన్‌డీఏ కూటమికి పూర్తి మెజార్టీ వస్తుందన్నారు. పెదకూరపాడు నియోజక వర్గంలో బాష్యం ప్రవీణ్, ఎంపీగా లావు శ్రీ కృష్ణ దేవరాయలు మంచి మెజార్టీలతో గెలుస్తారన్నారు. సమావేశంలో భాష్యం లావణ్య, నందిగం ఆశీర్వాదం, దాసరి రాజా మాస్టారు, చల్లా అనూపకళ, వెన్నా సాంబశివారెడ్డి, నూర్జహాన్ బేగం, పాటిబండ్ల శివ రంజని, వెనిగండ్ల కోటయ్య, ఎస్కే కాసుల, వేగుంట రాణి తదితరులు పాల్గొన్నారు.


మహిళల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న కొమ్మాలపాటి

మండల కేంద్ర మైన అచ్చంపేటలో శుక్రవారం రాత్రి జిల్లా పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ప్రచారం నిర్వహించారు.

అమరావతి: భాష్యం ప్రవీణ్‌ను, లావు శ్రీకృష్ణదేవరాయలును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మండల కేంద్రమైన అమరావతిలో కొమ్మాలపాటి శ్రీధర్ ప్రచారం నిర్వహించారు. గోపాల్‌నగర్, దిడుగు గ్రామంలో స్థానిక నాయకులతో కలసి ఆయన పర్యటించారు. శ్రీధర్ వెంట టీడీపీ నేతలు దాసరి రాజు, వెన్నా సాంబశివారెడ్డి, పఠాన్ నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.


అడ్డరోడ్డులో ప్రజలకు అభివాదం చేస్తున్న కన్నా లక్ష్మీనారాయణ, పక్కన శౌరయ్య

గ్రామాల అభివృద్ధే కూటమి లక్ష్యం

● సత్తెనపల్లి నియోజకవర్గ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి రూరల్, మే 3 : గ్రామాల అభివృద్ధే కూటమి లక్ష్యమని, రానున్న ఎన్నికల్లో అధికారం చేపట్టిన వెంటనే గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని సత్తెనపల్లి నియోజకవర్గ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని పెద మక్కెన, గర్నెపూడి గ్రామాల్లో శుక్రవారం కన్నా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రకటించిన సూపర్ - 6 పథకాలు, మేనిఫెస్టో బ్లాక్ బస్టర్ హిట్ అయిందని, జగన్ నకిలీ రత్నాల పేరుతో మేనిఫెస్టో ప్రకటించి చేతులు ఎత్తేశాడని, విమర్శించారు. జగన్ మేనిఫెస్టోను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో విధ్వంసం ఫుల్ అని, అభివృద్ధి నిల్ అన్నారు. భూ రక్షణ చట్టంతో ప్రజల ఆస్తులేమి మిగిలే పరిస్థితి లేదని విమర్శించారు. ముందుగా ఇంటింటికి వెళ్ళి ప్రజలతో మమేకమై మేనిఫెస్టోను వివరించారు. సైకిల్ గుర్తు పై ఓటు వేసి తనతో పాటు నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవాలయలను గెలిపించాలని కోరారు. ప్రచారంలో టీడీపీ, జనసేన, బీజేపీ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక.. మండలంలోని నందిగామ - 1 ఎంపీటీసీ సభ్యుడు సయ్యద్ రఫీ అహమ్మద్, వైసీపీ పట్టణ నాయకులు శ్యామల కృష్ణారెడ్డిలు శుక్రవారం శుక్రవారం వైసీపీని వీడి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. వీరికి కన్నా పార్టీ కండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మందమంచి రాంబాబు, పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

నకరికల్లు: మండలంలోని అడ్డరోడ్డు, చల్లగుండ్ల గ్రామాల్లో కన్నా లక్ష్మీనారాయణ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రజలకు అభివాదం చేస్తూ ఇంటింటికి తిరిగి మేనిఫెస్టోను వివరించారు. సైకిల్ గుర్తు పై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. తొలుత అడ్డరోడ్డులోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆయన పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోతు శౌరయ్య, రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీ చౌదరి, జనసేన నాయకులు బొర్రా వెంకట అప్పారావు, సాగి కోటేశ్వరరావు, పసుపులేటి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ జూనెబోయిన హరీష్, ఉండవల్లి రామయ్య, మేకా బాబు, ఎలిశెట్టి ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.


చల్లగుండ్ల గ్రామంలో సభలో మాట్లాడుతున్న కన్నా, వేదికపై శౌరయ్య, బొర్రా

వైసీపీని ఓడిద్దాం.. కూటమిని గెలిపిద్దాం

వైసీపీని ఓడిద్దాం, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని గెలిపిద్దాం ఎమ్మార్పీఎస్ కరపత్రాన్ని సత్తెనపల్లి కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ కనకరికల్లు పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. మందా కృష్ణ మాదిగ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణను బల పరుస్తున్న కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు ఎమ్మార్పీఎస్ మద్దతు ప్రకటించిందని ఎమ్మార్పీఎస్ నేత కనుమూరి కోటేశ్వరరావు, ఘంటా అగస్టీన్‌లు కోరారు.


ప్రవీణ్, శ్రీకృష్ణదేవరాయలు సమక్షంలో టీడీపీలో చేరిన వన్నాయపాలెం వైసీపీ కార్యకర్తలు

56 కుటుంబాలు టీడీపీలో చేరిక

బెల్లంకొండ, మే 3 : బెల్లంకొండ మండలంలోని వన్నాయపాలెం గ్రామానికి చెందిన 56 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వారికి పెదకూరపాడు కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు పసుపు కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై నమ్మకంతోనే వైసీపీ శ్రేణులు అనేకమంది టీడీపీలో చేరుతున్నారన్నారు. మండలంలో వన్నాయపాలెం, వెంకటాయపాలెం, మాచాయపాలెం, న్యూ చిట్యాల ఆర్‌అండ్‌ఆర్ సెంటర్‌కు ఇప్పటికే 250 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయన్నారు. చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేస్తే పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో పీఎస్‌కే మస్తాన్ షరీఫ్, లక్ష్మీనారాయణ, సర్పంచ్ జ్యోతి సముద్రం, గుంజా గంగారావు, హనుమంతరావు నాయక్, నాగమణి బాయి, జనసేన అధ్యక్షురాలు రమాదేవి, ఓర్పు ఆనంద్, ఓర్పు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలి

● ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమణకాంత్‌రెడ్డి

గురజాలటౌన్, మే 3: ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమణకాంత్‌రెడ్డి సూచించారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అంతా సిద్ధం చేశామన్నారు. మే 5న పీవో, ఏపీవో, ఓపీలు, 6న పోలీస్, 7న డ్రైవర్లు, క్లీనర్లు, ఫోటోగ్రాఫర్లు అత్యవసర సర్వీసులలో పనిచేసే 33 శాఖలకు సంబంధించిన ఉద్యోగులకు ఓటు సదుపాయం కల్పించామన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫారం 12 ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించామన్నారు. గురజాల పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1750 మంది ఉండగా ఇతర జిల్లాలలో ఓటు వేసే వారు 231 మంది ఉన్నారన్నారు.



మాదలలో ప్రచారంలో భాగంగా ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

కూటమి గెలవాలి.. చంద్రబాబు సీఎం కావాలి

ముప్పాళ్ళ మే 3: రాష్ట్రం అప్పుల నుంచి బయటపడి, అభివృద్ధి చెందాలంటే కూటమి గెలవాలని, చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని మాజీ ఉప ఎంపీపీ రావిపాటి మదుబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో 'బాబును మళ్ళీ రప్పిద్దాం' కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమం కో-ఆర్డినేటర్ మధుబాబు మాట్లాడుతూ అసమర్ద పాలనలతో జగన్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశాడన్నారు. స్వర్ణాంధ్ర సాకారం కోసం, మహిళల అభ్యుదయం కోసం, యువతకు ఉపాధి కోసం, ఆంధ్రుల ఆత్మగౌరవం కోసం బాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దామన్నారు. రాష్ట్రంలో పింఛన్ల పంపిణీలో నీచరాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. మండు వేసవిలో కావాలనే వృద్ధులను ఇబ్బందులు పెట్టి ఆ నెపాన్ని టీడీపీపై మోపడానికి వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్‌రెడ్డి ఆడుతున్న రాజకీయ రాక్షస క్రీడ అదని అన్నారు. త్వరలో జరుగనున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులైన కన్నా లక్ష్మీనారాయణ, లావు శ్రీకృష్ణ దేవరాయలును గెలిపించుకుందమన్నారు.

జన కేతనం
ఆంధ్రజ్యోతి
పల్నాడు జిల్లా వార్తలు




బ్యాలెట్ యూనిట్లను తనిఖీ చేస్తున్న ఎన్నికల అబ్జర్వర్ శ్రీహరి ప్రతాప్ షాహీ

సమస్యాత్మకం.. సవాలే

- నాలుగో వంతుకు పైగా సమస్యాత్మక కేంద్రాలు
- యంత్రాంగానికి సవాల్‌గా మారిన ఎన్నికలు
- ముందస్తు చర్యలతోనే సాఫీగా ప్రక్రియ

జిల్లాలో ఈసారి పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేనా అన్న అనుమానాలు ఓటర్లలో వ్యక్తమవుతోంది. అటు రాష్ట్రంలో అరాచక పాలన, ఇటు జిల్లాలో అధికార పార్టీ వ్యవహరించిన తీరు.. తాజాగా జిల్లాలో జరిగిన అరాచక ఘటనలతో ప్రజానీకం మరింత ఆందోళన చెందుతోంది. జిల్లాలో పోలింగ్ కేంద్రాల్లో నాలుగోవంతుకు పైగా సమస్యాత్మక మైనవిగా ఎన్నికల యంత్రాంగం గుర్తించింది. ఈ నేపథ్యంలో 13న జరగనున్న పోలింగ్ శాంతియుత వాతావరణంలో నిర్వహించడం జిల్లా యంత్రాంగానికి కత్తిమీద సాములాగే కనిపిస్తోంది. అటు పోలీసులు ఇటు అధికార యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తేనే ఈ సమస్యను అధిగమించే అవకాశం ఉంది.

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

జిల్లాలో ఎక్కువ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించారు దీంతో యంత్రాంగానికి ఎన్నికల నిర్వహణ సవాల్‌గా మారనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికలు ఏ మేరకు సాఫీగా సాగుతాయన్న అనుమానం ప్రజల్లో వ్యక్తమవుతోంది. గతంలో ఎన్నికల ముందు ఆ తర్వాత పోలింగ్ రోజున వివిధ ఘటనలు చోటుచేసుకున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల నామినేషన్‌లు కూడా వెయ్యనీయలేదు. అభ్యర్థులపై దాడులు, నామినేషన్ పత్రాల చించివేత వంటి ఘటనలు పోలీసుల కళ్లముందే జరిగినా వారు ప్రేక్షకపాత్ర వహించారు. ఈ ఘటనలను గుర్తు తెచ్చుకుంటున్న ఓటర్లు ప్రశాంత ఎన్నికలు నిర్వహిస్తారా అన్న అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.

29 శాతం కేంద్రాలు సమస్యాత్మకం

జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 17,34,858 మంది ఓటర్లు ఉన్నారు. 1026 లొకేషన్‌లలో 1,926 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. వీటిలో 557 కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. అత్యధికంగా గురజాల నియోజకవర్గంలో 304 పోలింగ్ కేంద్రాలు ఉంటే 57 శాతానికి పైగా అంటే 174 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైనవి. దాదాపు ఇదే పరిస్థితి మాచర్ల నియోజకవర్గంలో కూడా ఉంది. మాచర్ల సెగ్మెంట్‌లో 299 పోలింగ్ కేంద్రాలకు గాను 50శాతంకు పైగా 151 పోలింగ్ కేంద్రాలను సమస్మాత్మకంగా గుర్తించారు. గతంలో జరిగిన ఎన్నికల సందర్భంగా ఘర్షణలు జరగడం, ఒకే పార్టీ అభ్యర్థికి 75 శాతానికి పైగా ఓట్లు వచ్చినవి, ఒక వర్గం వారిని పోలింగ్‌కు రాకుండా అడ్డుకున్న పరిస్థితులు, ప్రత్యేకించి దళిత ఓటర్లకు ఆటంకం కలిగించే ఘటనలు చోటు చేసుకుంటే ఆ కేంద్రాలను సమస్యాత్మకంగా గుర్తించారు. అలాగే మాచర్ల, గురజాల నియోజకవర్గాల్లో ఎన్నికల కోడ్ అమల్లో వచ్చిన తర్వాత కూడా అనేక అరాచక ఘటనలు చోటుచేసుకున్నాయి. వీటిలోనే ఎక్కువగా సమస్యాత్మక కేంద్రాలు ఉండటం ఓటర్లను ఆందోళనకు గురిచేస్తోంది.

సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. పటిష్ట బందోబస్తు ఇతర చర్యలతో స్వేచ్ఛగా ప్రశాతంగా ఓటర్లు పోలింగ్‌లో పాల్గొనేలా యంత్రాంగం చర్యలు తీసుకోవాలి. ఇందులో పోలీసు పాత్ర అత్యంత కీలకం అయితే ప్రస్తుత పరిస్థితులు యంత్రాంగం, అధికార పార్టీ తీరుపై టీడీపీ అభ్యర్థుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల నిర్వహణ యంత్రాంగం మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. సాధారణ బందోబస్తు కాకుండా అదనపు బలగాల నియామకం, మందస్తుగా నిఘా పెంపు, వివాదాలు పెంచే వ్యక్తుల గుర్తింపు, వీరి కదలికల నియంత్రణ, పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్ల నియామయం, వీడియోగ్రఫీ, వెబ్ కాస్టింగ్ వంటి చర్యలు తీసుకోవాలి. వీటికి విస్తృత ప్రచారం కల్పించి ఓటర్లకు భరోసా కలిగించాల్సిన అవసరం ఉంది. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామన్న భరోసా కల్పిస్తున్నారు. పోలీసు కవాతు నిర్వహిస్తున్నారు. పోలీసు శాఖ తీసుకుంటున్న మందస్తు చర్యలు ఎటువంటి ఫలితాలను ఇస్తాయో చూడాలి.



పెదకూరపాడు మండలం గారపాడు గ్రామస్తులతో ఎస్పీ బిందు మాధవ్

నియోజకవర్గం	మొత్తం పోలింగ్ కేంద్రాలు	సమస్యాత్మక కేంద్రాలు
పెదకూరపాడు	266	44
చిలకలూరిపేట	239	32
నరసరావుపేట	245	70
సత్తెనపల్లి	274	27
వినుకొండ	299	59
గురజాల	304	174
మాచర్ల	299	151
మొత్తం	1926	557

ఆ నాలుగు నియోజకవర్గాలు సమస్యాత్మకం

- గుర్తించిన ఎన్నికల కమిషన్

నరసరావుపేట, మే 3: జిల్లాలో అరాచకాలు, దౌర్జన్యాలపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించింది. ఆ నాలుగు నియోజకవర్గాలను సమస్యాత్మకంగా ప్రకటించింది. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన అనంతరం జరిగిన దాడులు, అరాచకాల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆ నియోజకవర్గాలపై చర్యలు తీసుకుంది. మాచర్ల, గురజాల, వినుకొండ, పెదకూరపాడు నియోజకవర్గాల్లో ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారిని ఆదేశించింది. పెదకూరపాడులో 266 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. వినుకొండలో 299, గురజాలలో 304, మాచర్లలో 299 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఈ నియోజకవర్గాల్లో మొత్తం 1,168 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయా నియోజకవర్గాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని ఆదేశించింది. సీఆర్‌పీఎఫ్‌తో బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించింది. ఎన్నికల కమిషన్ ఆదేశాలను టీడీపీ కూటమి నేతలు స్వాగతించగా వైసీపీ నేతలకు మింగుడు పడనిదిగా ఉంది.

బ్యాలెట్ యూనిట్ల తనిఖీ

చిలకలూరిపేట, మే 3: పట్టణంలోని చుండి రంగ నాయకులు కళాశాలల్లో ఉన్న బ్యాలెట్ యూనిట్ల స్ట్రాంగ్ రూమ్‌ను శుక్రవారం రాత్రి ఎన్నికల పరిశీలకుడు శ్రీహరి ప్రతాప్ షాహీ పరిశీలించారు. బ్యాలెట్ యూనిట్లలో బ్యాలెట్ పేపర్ల అనుసంధానం గురించి పరిశీలన జరిపి సంతృప్తి వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధుల సమక్షంలో ఈ కార్యక్రమం కొనసాగింది. నియోజక వర్గంలో మొత్తం 241 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు రెండు బ్యాలెట్ యూనిట్లు, పార్లమెంట్ ఎన్నిలకు ఒక బ్యాలెట్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి బి.నారదముని తెలిపారు. ఈనెల 5, 6, 7 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్‌ను ఉద్యోగులు ఉపయోగించు కోవచ్చునని ఆయన పేర్కొన్నారు. చిలకలూరిపేట నియోజక వర్గంలో 85 సంవత్సరాలు వయస్సు పైబడిన వారు, 45 శాతం పైన అంగవైకల్యం ఉన్న వారు 159 మంది ఉన్నట్టుగా తమ దృష్టికి వచ్చిందని, ఆయన తెలిపారు. ఈనెల 8, 9 తేదీల్లో ఇంటి వద్దకు వచ్చి వారి చేత ఓటింగ్ చేయిస్తామని ఆయన పేర్కొన్నారు.

ఈవీఎంల పరిశీలన

వినుకొంటౌన్, మే 3 : మండలంలోని నిర్మలా హైస్కూల్ నందు ఈవియమ్స్ ర్యాండమైజేషన్ ప్రక్రియ కార్యక్రమాన్ని ఎన్నికల జనరల్ పరిశీలన అధికారి శేష్ మణిపాండే శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా టెక్నికల్ సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు అందించి ఎన్నికల సమయంలో ఈవీఎంలు మొరాయించకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్వో సుబ్బారావుతోపాటు తహసీల్దార్ బ్రహ్మయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రిబ్బన్ కత్తిరించి.. వదిలేశారు!

- నిధులు లేక సగంలోనే ఆగిన మున్సిపల్ భవనం
- ఎన్నికల సమయంలో ఉత్తుత్తి కత్తిరింపులు

పిడుగురాళ్ల, మే 3: పిడుగురాళ్ల పురపాలక సంఘ భవన నిర్మాణం నిధులు లేక సగంలోనే వుండగానే అధికార పార్టీ నేతలు ఫిబ్రవరి నెలాఖరులో హడావుడిగా రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. ఈ భవనానికి టీడీపీ హయాంలో అప్పటి శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మంజూరు చేయించిన రూ.2 కోట్ల నిధులతోనే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్ల తరువాత పనులు మొదలుపెట్టారు. టీడీపీ హయాంలో మంజూరైన నిధులతోనే మున్సిపల్ భవనం ఒక అంతస్తు నిర్మాణం పూర్తి చేసినా లోపల మాత్రం ఇంకా చేయాల్సిన పనులు చాలా వున్నాయి. మున్సిపల్ భవనం పూర్తిస్థాయిలో నిర్మించి అందుబాటులోకి రావాలంటే మరో రూ.రెండున్నర కోట్లకు పైగానే వ్యయం అవుతుందని అధికారుల అంచనాలు వేశారు. కానీ మున్సిపల్‌లో నిదుల కొరత కారణంగా నిర్మిస్తున్న భవనాన్ని, ఖాళీస్థలాన్ని జాతీయ బ్యాంక్‌లకు తాకట్టుపెట్టి రుణం పొందేందుకు ప్రభుత్వం తీర్మానాన్ని గత నవంబరులో ఆమోదించింది. మున్సిపల్ అధికారులు అటు ఇటు కాళ్ల అరిగేలా తిరిగినా జాతీయ బ్యాంక్‌లు రుణం ఇచ్చేందుకు ససేమిరా అన్నారు. మున్సిపల్ భవనం పూర్తిస్థాయిలో నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులనే సరిపెట్టి భవనాన్ని నిర్మించారు.

హడావుడిగా...

ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార పార్టీ నేతలు తమ హయాంలో మున్సిపల్ భవనాన్ని నిర్మించామని చెప్పుకునేందుకు పనులు పూర్తికాకపోయినా సగంలోనే ఉన్న పిడుగురాళ్ల మున్సిపల్ భవనాన్ని ఫిబ్రవరి నెలాఖరులో నరసరావుపేట పార్లమెంట్ వైసిపి అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిలు హడావుడిగా ప్రారంభించారు. ప్రారంభోత్సవం చేసి రెండు నెలలు అవుతున్నా ఇంకా ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. కాంట్రాక్టర్ నిధులు వస్తే తప్ప నా వల్ల కాదంటూ చెప్పడంతో అధికారులు ఏమిచెయ్యాలో పాలుపోలేదు. దీంతో మున్సిపల్ భవనం లోపలికి వెళ్లే ప్రధాన ద్వారం వద్ద తలుపులు ఏర్పాటు చేయలేదు. తడికలు, కర్రలు అడ్డుపెట్టి లోపలికి ఎవరూ వెళ్లకుండా మూసివేశారు. ప్రస్తుతం మున్సిపల్ కార్యాలయం కొనసాగుతున్న భవనం మేజర్ పంచాయతీగా వున్నప్పుడు నిర్మించింది కావడంతో అక్కడక్కడ పైకప్పు పెచ్చులూడి వర్షానికి నీరు కారుతుంది. నిధులు మంజూరు చేయకుండా పూర్తిస్థాయిలో పనులు చేయకుండా ఎన్నికల కోసమే అధికార పార్టీ నేతలు హడావుడి ప్రారంభోత్సవాలు చేయడం ఏమిటంటూ ప్రజలతో పాటు మున్సిపల్ సిబ్బంది అసహనం వ్యక్తం చేస్తున్నారు.



అసంపూర్తి పనులతోనే ప్రారంభోత్సవం చేసిన పిడుగురాళ్ల మున్సిపల్ భవనం



భవనం లోపలికి వెళ్లే ద్వారానికి అడ్డుపెట్టిన తడికలు

పోస్టల్ బ్యాలెట్ ఓటు ఇలా..

గుంటూరు, మే 3 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఎన్నికల్లోనూ పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎక్కువ సంఖ్యలో ఇన్‌వ్యాలిడ్ అవుతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం నిబంధనలు సరిగా పాటించకపోవడమే. గత ఎన్నికల్లో ఏకంగా 9,500 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఇన్‌వ్యాలిడ్ అయ్యాయంటే పరిస్థితి ఎలా ఉందో ఊహించవచ్చు. ఉద్యోగులు ఎన్నో సంవత్సరాలుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేస్తూ వస్తున్నారు. అయినా ఎక్కడో ఒక చోట తడబడి తమ ఓటుని సరిగా వేయలేకపోతున్నారు. గతంలో పోస్టల్ బ్యాలెట్‌లను రాజకీయ పార్టీలు కొనుగోలు చేసేవి. ఆ విధానానికి ఎన్నికల సంఘం స్వస్తి చెప్పి ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి అక్కడే ఓటు వేసేలా నిబంధన తీసుకొచ్చింది. ఈ నెల 5, 6, 7, 8 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరగనుంది. పోస్టల్ బ్యాలెట్‌లో 13ఏ(ఫారం-ఏ) డిక్లరేషన్, 13బీ(ఫారం-బీ) చిన్న ఎన్‌వెలప్ కవర్, 13సీ(ఫారంసీ) పెద్ద ఎన్‌వెలప్ కవర్, బ్యాలెట్ పేపర్-13డీలను చూసి అయోమయానికి గురికాకుండా ఓటు వేయడం ఎంతో సులభతరమని ఎన్నికల నిపుణులు సూచిస్తున్నారు.

- 13ఏ(ఫారం-ఏ) ఇది కాగితం రూపంలో ఉంటుంది. దీని మీద ఓటరు వివరాలు ఉంటాయి. ఈ పేపర్ పైనే గజిటెడ్ అధికారి సంతకం చేయించాలి. గజిటెడ్ అధికారులు ఫెసిలిటేషన్ సెంటర్‌లోనే అందుబాటులో ఉంటారు.
- 13బీ(ఫారం-బీ) ఇది చిన్న ఎన్‌వెలప్ కవర్. దీని మీద బ్యాలెట్ పేపర్ సీరియల్ రాసి ఉంటుంది. ఒకవేళ సీరియల్ లేకపోతే ఆ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. బ్యాలెట్ పేపర్ మీద ఎవరికైతే ఓటు వేయదలిచారో ఆ అభ్యర్థి పేరుకు ఎదురుగా ఉండే గడిలో రైట్ టిక్ మార్కు చేయాలి. బ్యాలెట్ పేపర్‌ని ఆ చిన్న కవర్‌లో పెట్టి సీలు వేయాలి.
- 13సీ(ఫారం-సీ) ఇది పెద్ద ఎన్‌వెలప్ కవర్. దీని మీద ఓటరు సంతకం చేయాలి. అసెంబ్లీ/పార్లమెంట్ ఏది అయితే అది రాయాలి.
- డిక్లరేషన్ ఫారం, బ్యాలెట్ పేపర్ పెట్టి సీలు చేసిన ఫారం-బీ రెండిటిని పెద్దకవర్ ఫారం-సీలో పెట్టి సీలు చేసి ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఉండే బాక్సులో వేయాలి. ఏమైనా అనుమానాలుంటే అక్కడ అందుబాటులో ఉండే పీవో/ఏపీవోలని సంప్రదించొచ్చు.

అమెరికా నుంచి వస్తున్నా...

- అమరావతికి మద్దతుగా ఓటు వేస్తా...

మేడికొండూరు, మే 3: గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గం మేడికొండూరుకు చెందిన కాటా హర్షిత 9 నెలల క్రితం ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లారు. అయితే ఈ నెల 13 వ తేదీన ఏపీలో జరుగుతున్న ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఆమె అమెరికాలోని డల్లాస్ నుంచి బయలు దేరి మేడికొండూరుకు వస్తున్నట్టు ఆమె తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. వ్యయ, ప్రయాసలకు లోనై ఎందుకు వస్తున్నావని ఆమె తల్లిదండ్రులు ప్రశ్నించారు. తాను అమరావతి రాజధాని రైతుల ఆందోళనను చూశానని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ మొదలైన నాటి నుంచి అమరావతి రైతులు తాడికొండ నియోజక వర్గంలోని గ్రామాలలో ఇంటింటికి వెళ్లి రాజధానిని నిర్మించేవారికి ఓటు వేసి గెలిపించాలని వేడుకుంటున్న తీరు తనను కలచి వేసిందని చెప్పుకొచ్చారు. తన వంతు బాధ్యతగా రాజధాని ప్రాంత నియోజకవర్గమైన తాడికొండ పరిధిలో ఉన్న తన ఓటు హక్కును తొలిసారిగా వినియోగించుకొనేందుకు అమెరికా నుంచి బయలుదేరి వస్తున్నట్టు హర్షిత తన కుటుంబ సభ్యులకు తెలియజేసింది.



కాటా హర్షిత

ఉత్తిపోతల

- అసంపూర్తిగా అనుపు-కొప్పునూరు ఎత్తిపోతల పథకం
- కమీషన్ చెల్లించలేక డిస్ట్రిబ్యూషన్ లైన్స్ కాంట్రాక్టర్ పరారీ
- చివరిభూములకు సాగునీరు అందక రైతులు గగ్గోలు
- ఎన్నికల హామీని మరిచిన ఎమ్మెల్యే పీఆర్కే



కృష్ణానదిపై అనుపు - కొప్పునూరు ఎత్తిపోతల పథకం



న్యూటన్స్ కళాశాల సమీపంలో డంప్ చేసిన పైపులైన్లు



ఆయిల్ మోటారు ద్వారా నీరు తోడుతున్న దృశ్యం

మాచర్లటౌన్, మే 3: నాగార్జున సాగర్ నిర్మాణ సమయంలో ఖోస్లా కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం సాగర్ డ్యాంకు 25 కి.మీ లోపు వర్షాలు కురిసే అవకాశం లేదని, పల్నాడు ప్రాంతానికి లిఫ్ట్ ఇరిగేషన్లు శరణ్యమని సూచించింది. నాగార్జున సాగర్ నిర్మించి ఐదు దశాబ్దాలు గడుస్తున్నా మాచర్ల మండలానికి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రతిపాదనలకే పరిమితమైంది. 2006వ సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక జలయజ్ఞంలో భాగంగా మాచర్ల మండలం చింతల తండా వద్ద అనుపు-కొప్పునూరు లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి శంకుస్థాపన చేశారు. తదుపరి 2014లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ పథకానికి సంబంధించి నిర్మాణ వ్యయం సుమారు రూ.100 కోట్లతో కృష్ణానది వద్ద జాక్వెల్స్, సబ్‌స్టేషన్ నిర్మాణం, మెయిన్ పైపులైన్లు పూర్తి చేసి 2017 మార్చిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజయపురిసౌత్ వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభించారు.

ఏపీఎండీసీ ఎండీ వెంకయ్యచౌదరి చొరవతో..

ఎత్తిపోతల పథకం పైపులైన్లు మార్గంలో అధికశాతం రాయితో కూడిన ప్రాంతం కావడం వల్ల బ్లాస్టింగ్ పనులు సకాలంలో సజావుగా సాగలేదు. దీంతో మెయిన్ పైపులైన్లు తప్ప డిస్ట్రిబ్యూషన్ లైన్లు ఇంకా వేయాల్సి ఉంది. రెండేళ్ల వ్యవధిలో బ్లాస్టింగ్ చేయాల్సి ఉండగా అటవీశాఖ అనుమతులు లేక అప్పట్లో చాలా పొలాల్లో, రాక్ ఏరియాల్లో పైపులైన్లు పూర్తి చేయలేకపోయారు. అప్పటి ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ ఎండీ చిరుమామిళ్ల వెంకయ్య చౌదరి చొరవతో అనుపు-కొప్పునూరు లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణ పనులు జరిగాయి. వెంకయ్యచౌదరి బెల్లకొండవారిపాలెం గ్రామానికి చెందిన వారు కావడంతో ఈ ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడడం, అంతేకాకుండా ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి అనుమతులు ఇప్పించడం, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి మాచర్ల నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ వరకు నూతన విద్యుత్ లైను ఏర్పాటుకు ఆయన కృషి చేశారు.

డిస్ట్రిబ్యూషన్ లైన్స్ పెండింగ్..

అనుపు-కొప్పునూరు రెండు ఎత్తిపోతల పథకాల ద్వారా మాచర్ల మండల పరిధిలో 10 వేల ఎకరాలకు నీరందించాల్సి ఉంది. అయితే ప్రస్తుతం మెయిన్ పైపులైన్ ద్వారా వచ్చే నీరు ఇందులో సగం భూములకే అందుతున్నాయి. డిస్ట్రిబ్యూషన్ లైన్స్ ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఎయిర్ పైపుల వద్ద తాత్కాలికంగా పైపులు ఏర్పాటు చేసుకొని నీటిని పొలాలకు వినియోగిస్తున్నారు. అంతేకాకుండా సంపుల వద్ద ఆయిల్ మోటార్లు వేసి నీరు తోడుకొని వినియోగించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. కొంత నీరు కూడా వృధా అవుతోంది. చివరి భూములకు నీరందించే విధంగా డిస్ట్రిబ్యూషన్ లైన్ ఏర్పాటు చేసేందుకు 2019లో టెండర్లు నిర్వహించగా 2020లో అనుమతులు లభించాయి. నిధులు కూడా మంజూరయ్యాయి. కాంట్రాక్టర్ వాటికి సంబంధించిన మెటీరియల్ కూడా అలుగురాజుపల్లి వద్ద గల న్యూటన్స్ కళాశాల సమీపంలో డంప్ చేశారు. కాంట్రాక్టర్ పనులు చేయకుండానే పారిపోయాడు. జాక్వెల్స్ వద్ద సీసీ రోడ్డు, సిబ్బందికి క్వార్టర్స్ నిర్మించాల్సి ఉంది.

రైతుల వద్ద అక్రమ వసూలు

పొలాలకు నీరు వినియోగించుకునేందుకు అధికార పార్టీకి చెందిన మండలస్థాయి నేతలు రైతుల వద్ద నుంచి అక్రమంగా ఎకరానికి కంది పంటకు రూ.1000, పత్తిపంటకు రూ.3 వేలు, మిర్చి పంటకు రూ.5 వేలు చొప్పున యేడాదికి వసూలు చేశారు. అనుపు, కొప్పునూరు రెండు పథకాల్లోని సుమారు 5 వేల ఎకరాలకు అక్రమంగా డబ్బులు వసూలు చేశారు. గ్రామస్థాయి వైసీపీ గ్యాంగ్ లీడర్స్ తమ పార్టీ నేతలు, సానుభూతిపరుల వద్ద తప్ప టీడీపీ సానుభూతిపరులు, సామాన్య రైతుల వద్ద ఈ వసూళ్ల దందా కొనసాగించారు. వసూలు చేసిన డబ్బులో కొంత వాచ్‌మెన్, ఇద్దరు లైనుమెన్లు తదితర సిబ్బందికి మెయింటెనెన్స్ కింద నెలకు సుమారు రూ.50 వేలు దాకా చెల్లించి మిగిలిన నగదు అధిక మొత్తంలో జేబుల్లో వేసుకున్నారు.

ఎన్నికల హామీని నెరవేర్చని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి..

టీడీపీ ప్రభుత్వంలో అనుపు-కొప్పునూరు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తిస్థాయిలో చేయలేకపోయిందని, వైసీపీ అధికారంలోకి వస్తే చివరి భూములకు కూడా పూర్తి స్థాయిలో నీరందించే డిస్ట్రిబ్యూషన్ పైపులైన్ నిర్మాణం చేపట్టి ప్రతి రైతు పొలానికి నీరందించి కళ్లల్లో ఆనందం చూస్తామని 2019 ఎన్నికల్లో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హామీనిచ్చారు. కాంట్రాక్టర్ పనులు చేసేందుకు ముందుకు వచ్చినా రామకృష్ణారెడ్డి తనకు కమీషన్ కావాలని డిమాండ్ చేయడంతో కాంట్రాక్టర్ పనులు చేయలేక మెటీరియల్ అక్కడే డంప్ చేసి పారిపోయాడు. ఇప్పటికి ఐదేళ్లు గడుస్తున్నా ఆ పనులు అసంపూర్తిగా మిగిలాయి. చివరిభూముల రైతులకు సాగునీటి కష్టాలు తప్పడం లేదు.



ఎయిర్ పైపులకు ప్రైవేటు పైపులైన్లు ఏర్పాటు చేసిన దృశ్యం

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

ఇంటి నుంచే ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్

నరసరావుపేట కల్చరల్, మే 3: గతంలో మాదిరిగా ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్, రెన్యూవల్ కోసం నేరుగా ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ కార్యాలయానికి వచ్చి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా ఇంటినుంచే రిజిస్ట్రేషన్, రెన్యూవల్ చేసుకోవచ్చని జిల్లా ఉపాధి కల్పన అధికారి కే.రఘు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో అభ్యర్థులు పది, ఇంటర్, డిగ్రీ, పీజీ ఉత్తీర్ణులైన వారు ఇంటి నుంచే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. ఇందుకోసం అభ్యర్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునే నూతన విధానాన్ని ప్రవేశపెట్టామన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక పోర్టల్‌ను అభివృద్ధిచేసిందన్నారు. దీంతో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌ల స్వరూపం పూర్తిగా మారిందన్నారు. నేషనల్ కెరీర్ సర్వీస్ అనుసంధానం చేసి, పాత ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ లను మోడల్ కెరీర్ సెంటర్లుగా మార్చుచేసామని, అభ్యర్థులు ఎంప్లాయిమెంట్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి మొబైల్ నెంబర్, ఆధార్ నెంబర్‌ల ద్వారా లాగిన్ కావాలన్నారు. తర్వాత పూర్తి వివరాలు నింపితే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. రెన్యూవల్ కూడా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా చేసుకోవచ్చని తెలిపారు. రిజిస్టర్ అయిన 48 గంటలలో ఎంప్లాయిమెంట్ కార్డు జనరేట్ అవుతుందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులకు ఈ సైట్ ద్వారా జాబ్ మేళాలు జరిగే ప్రదేశాల సమాచారం కూడా తెలుస్తుందన్నారు. యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు.



డాక్టర్ చదలవాడ సమక్షంలో టీడీపీలో చేరిన 30వ వార్డు ప్రజలు

30వ వార్డులో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిక

నరసరావుపేట టౌన్, మే 3: పట్టణంలోని 30వ వార్డులో వైసీపీ కుటుంబాలు శుక్రవారం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అరవిందబాబు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ వచ్చిన రోజు నుంచి అధికార పార్టీలో తిరుగుబాటు ప్రారంభమైందన్నారు. ఇది ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అరాచాకాలు, అకృత్యాలకు కార్యకర్తల తిరుగుబాటుకు నిదర్శనం అన్నారు. పదేళ్లుగా ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గానికి ఏమీ చేయకపోగా, తన అవినీతికి అడ్డాగా మార్చారని డాక్టర్ చదలవాడ విమర్శించారు. వరుసగా పార్టీని వీడుతున్న కార్యకర్తలను చూసి గోపిరెడ్డి బెంబేలెత్తుతున్నారన్నారు. నిసిగ్గుగా నియోజవర్గాన్ని ఊడ్చేసిన విధానం చూసి కార్యకర్తలు ఈసడించుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వేల్పుల సింహాద్రియాదవ్, మన్నవ మోహన్‌కృష్ణ, కపిలవాయి విజయకుమార్, చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోర్టుకు వచ్చిన అల్లుడిపై మామ దాడి

● అల్లుడికి తీవ్రగాయాలు ● స్పందించని పోలీసులు

వినుకొండ టౌన్, మే 3: కోర్టుకు హాజరైన అల్లుడిపై మామ విచక్షణారహితంగా కర్రతో దాడిచేసి గాయపరిచిన సంఘన పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కేఎస్ఎంఎస్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం వితంరాజుపల్లి గ్రామానికి చెందిన పగడాల సుధాకర్ రెడ్డి కొతకాలం క్రితం తన కుమార్తెను, తుర్పుగోదావరి జిల్లా, అనపర్తి గ్రామానికి చెందిన మహేష్‌రెడ్డితో వివాహం జరిపించారు. కుమార్తె, అల్లుడు మధ్య మనస్పర్థలు రావడంతో కొంతకాలంగా దూరంగా ఉంటున్నారు. ఈనేపథ్యంలో అల్లుడిపై సుధాకరెడ్డి కుమార్తె భరణం కేసుపెట్టి, వినుకొండ కోర్టులో దావావేశారు. న్యాయవాది నాయుడు సహకారంతో కోర్టుకు అల్లుడు మహేశ్వరెడ్డి హాజరుకాగా, గమనించిన మామ పథకం ప్రకారం కర్రతో దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. దాడిలో న్యాయవాదికి సైతం గాయాలయ్యాయి. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు 108లో మహేష్‌రెడ్డిని సమీపంలోని వైద్యశాలకు తరలించారు. జరిగిన సంఘటనపై పోలీసులకు సమాచారం అందించినా స్పందించలేదు. దాడికి పాల్పడిన సుధాకరెడ్డి వైసీపీలో కీలకనేతగా వ్యవహరించమే ప్రధాన కారణమని స్థానికులు చెబుతున్నారు.

బాలిక ఆత్మహత్య

కనమర్లపూడి (శావల్యాపురం) మే 3: శావల్యాపురం మండలం కనమర్లపూడికి చెందిన బాలిక బెంగుళూరులో శుక్రవారం ఆత్మహత్య చేసుకొంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కనమర్లపూడి బీసీ కాలనీకి చెందిన ఓర్సు అక్షిత (16) ఇటీవల పది పరీక్షలు ముగియగానే కూలి పనుల నిమిత్తం బెంగుళూరులో నివాసముంటున్న ఆమె తల్లిదండ్రుల వద్దకు వెళ్ళింది, శుక్రవారం తల్లిదండ్రులు పనికి వెళ్ళగా ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడింది. అక్షిత పదో తరగతిలో 510మార్కులు సాధించింది. ఆత్మహత్యకు గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

ప్రచారం నుంచి వెనుదిరిగిన ఎమ్మెల్యే గోపిరెడ్డి

రొంపిచర్ల, మే 3: స్థానిక నేతల మధ్య వర్గ విభేదాలతో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రచారం నుంచి అర్థంతరంగా వెనుతిరిగారు. మాజీ జడ్పీటీసీ గుండతోటి శ్రీనివాసరావు, మాజీ మండల కన్వీనర్ పచ్చవ రవీంద్రబాబుల మధ్య వర్గవిభేదాలు చర్చనీయాంశమయ్యాయి. మండలంలోని అన్నవరం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తొలుత మాజీ జడ్పీటీసీ గుండతోటి శ్రీనివాసరావుకు చెందిన పెట్రోల్ బంకు వద్ద ఆగి అతన్ని పలకరించారు. అనంతరం మాజీ మండల కన్వీనర్ పచ్చవ రవీంద్రబాబుతో కలిసి వెళ్ళి గ్రామంలో గుడివద్ద పూజల్లో, అనంతరం చర్చిలో ప్రార్థనల్లో పాల్గొన్నారు. అక్కడ మాజీ జడ్పీటీసీ లేకపోవటంతో అతనికి ఫోన్‌చేశారు. శ్రీనివాసరావు స్పందించకపోవటంతో ఇద్దరు కలసి వచ్చినప్పుడే గ్రామంలో ప్రచారం నిర్వహిద్దామని కొంతమేర ప్రచారం నిర్వహించి వెనుదిరిగి వెళ్లిపోయారు. మండల నాయకులు శ్రీనివాసరావుతో మాట్లాడటానికి ప్రయత్నించినా అతను స్పందించలేదు.

టీడీపీలో చేరిన దారా రత్నం

రొంపిచర్ల, మే 3: మండలంలోని అన్నవరం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు దారా రత్నం శుక్రవారం టీడీపీలో చేరారు. కపలవాయి విజయకుమార్ సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకున్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని విజయకుమార్ తెలిపారు. కార్యక్రమంలో పచ్చవ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

వినుకొండ టౌన్, మే 3: పట్టణంలోని శివయ్య భవన్‌లో ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నాయకుడు దండిపోయిన వెంకట అజయ్‌కుమార్ మాట్లాడుతూ 1959లో మే 3న ముంబాయి నగరంలో ఆవిర్భవించిన ఏఐవైఎఫ్ 18 సంవత్సరాలకే యువతీ, యువకులకు ఓటు హక్కు కల్పించడంలో కీలకపాత్ర పోషించిందని, అలాగే దేశంలో విద్య, వైద్యం, ఉపాధి హక్కుల కోసం నేటికీ అలుపెరగని పోరాటం చేసిందన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు బి.దీపిక, పి.అభిషేక్, యం.ఆకాశ్, మహేష్, ఎనోష్, ఎస్‌కే మస్తాన్, మల్లికార్జున, పి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



గ్లోసైన్ బోర్డుపై కనిపిస్తున్న ముఖ్యమంత్రి చిత్రం

కోడ్ ఉల్లంఘనపై అధికారుల తాత్సారం

వినుకొండ టౌన్, మే 3 : ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ అధికార వైసీపీ జెండాలతోపాటు ముఖ్యమంత్రి ఫొటోలు మాత్రం నియోజకవర్గంలో అక్కడక్కడ దర్శనమిస్తున్నాయి. వినుకొండ ప్రభుత్వ వైద్యశాలలో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ పేరుతో ఏర్పాటుచేసిన గ్లోసైన్ బోర్డులో ముఖ్యమంత్రి ఫొటోతో పాటు వైద్య ఆరోగ్యశాఖ లోగో మాత్రం అలాగే ఉంది. ఫొటోకు పలుచటి పేపర్ అంటించి అధికారులు చేతులు దులుపుకున్నారు. రాత్రి వేళల్లో లైటింగ్ వేసిన సమయంలో బోర్డులో ముఖ్యమంత్రి ఫొటో స్పష్టంగా కనిపిస్తోంది. దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని టీడీపీ నాయకుడు డిమాండ్ చేస్తున్నారు.

వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజాపంపిణీ వ్యవస్థ అస్తవ్యస్తం

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ● చిలకలూరిపేటలో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు

చిలకలూరిపేట, మే 3: ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజాపంపిణీ వ్యవస్థ అస్తవ్యస్తం అయిందని మాజీమంత్రి, చిలకలూరిపేట టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. శుక్రవారం చిలకలూరిపేట పట్టణంలో పలు డివిజన్ల నుంచి అధికార వైసీపీ నేతలు పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరారు. చిలకలూరిపేట 27వ డివిజన్‌లో షేక్ యాసిన్, నన్నీ, ఇంతియాజ్ ఆధ్వర్యంలో 80మంది తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. 28వ డివిజన్ నుంచి తెలుగుదేశం పార్టీ నాయకుడు శీలం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నలుగురు కాపు ముఖ్య నాయకులతోపాటు వారి అనుచరులు తెలుగుదేశంలో చేరారు. మల్లెల రాజేష్ నాయుడు, గుంజి వీరాంజనేయులు ఆధ్వర్యంలో 13, 17 డివిజన్ల నుంచి 20ఎస్సీ కుటుంబాలు తెలుగుదేశంలో చేరాయి. 38వ డివిజన్ వైఎస్సార్ కాలనీలో 20 ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు తెలుగుదేశంలో చేరాయి. 29వ డివిజన్ నుంచి షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో నలుగురు నాయకులు వైసీపీని వీడి తెలుగుదేశంలో చేరారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో వారందరికీ ప్రత్తిపాటి పుల్లారావు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ పొరపాటున జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో ప్రజాపంపిణీ వ్యవస్థకు పెనుప్రమాదమేనన్నారు. నవరత్నాల పాలన అంటూ నవవిధమోసాలకు తెరలేపిన జగన్ ఏలుబడిలో తొలివేటు పడింది తెల్లరేషన్ కార్డుల మీదే అన్న విషయం అంతా గుర్తు పెట్టుకోవాలన్నారు. ఐదేళ్ల పాలనలో పౌరసరఫరాల వ్యవస్థను సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. అనేకమార్గాల్లో గ్రామాల్లో, పట్టణాల్లో లక్షల తెల్లకార్డులు తొలగించారని, తద్వారా ప్రభుత్వ పథకాలకు దూరం చేసేందుకు కుట్ర పన్నారని దుయ్యబట్టారు ప్రత్తిపాటి, సంక్రాంతి, క్రిస్మస్ కానుకలు ఎత్తివేశారు, రంజాన్ తోఫానూ నిలిపివేశారని, నెలవారీ రేషన్ అంటే బియ్యం తప్ప వేరే ఏమీ ఇవ్వని పరిస్థితి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కందిపప్పు, పంచదార, గోధుమ పిండి వంటివేమీ పేదలకు అందకుండా చేశారన్నారు.



టీడీపీ కండువాలతో పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

గణపవరంలో లావుతో కలిసి ప్రత్తిపాటి ప్రచారం

నాదెండ్ల, మే 3: చిలకలూరిపేట అసెంబ్లీ, నరసరావుపేట ఎంపీ కూటమి అభ్యర్థులు ప్రత్తిపాటి పుల్లారావు, లావు శ్రీకృష్ణదేవరాయలు శుక్రవారం నాదెండ్ల మండలం గణపవరంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ప్రభుత్వం కావాలో, రానున్న ఐదేళ్లు, తర్వాతి తరాల భవిష్యత్ ను ఈ ఎన్నికలే నిర్ణయించబోతున్నాయన్నారు. ప్రజలంతా బటన్లు నొక్కి జగన్‌రెడ్డిని తాడేపల్లి ప్యాలెస్‌ను ఖాళీ చేయించే సమయం మే 13 అన్నారు. వైసీపీ మేనిఫెస్టో సొంతపార్టీలోనే నీరసం తెచ్చిందని, పార్టీ కనుమరుగయ్యే పరిస్థితుల్లో వారి తరఫున బయటకు వచ్చేవారు తగ్గిపోతున్నారన్నారు. అవ్వాతాతలకు ఇంటివద్దనే పింఛన్లు ఇవ్వకుండా ఉసురు పోసుకుంటున్న జగన్‌కు ప్రజాకోర్టులో శిక్ష తప్పదన్నారు. ప్రజల ఆస్తులను కాజేసేందుకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తెచ్చారని ఆ విషయంలో ప్రజలంతా చైతన్యవంతులు అవ్వాలన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే తొలి సంతకం డీఎస్సీ, రెండో సంతకం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుపై చేస్తారన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఈరోజు ప్రజలందరి ముందు మూడు ప్రశ్నలు ఉన్నాయన్నారు. సాగునీరు కావాలా సారాయి కావాలా? వచ్చే ఐదేళ్లకు గంజాయి కావాలా లేక ఉద్యోగాలు కావాలా? రోజు రోజుకీ పెరిగిపోతున్న విద్యుత్ చార్జీలు కావాలా లేక ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు కావాలా? అన్నది ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. సారాయి అమ్మడంలో ప్రభుత్వం ఖర్చుచేసిన దాంట్లో 10శాతం సాగునీటిపై ఖర్చుచేసి ఉంటే ఈ ఏడాది రైతులు పడుతున్న ఇబ్బందులు తప్పేవన్నారు. ఇదే సమయంలో టన్నుల కొద్దీ గంజాయి పట్టుబడుతుంది గానీ పదుల కొద్దీ పరిశ్రమలు కూడా రావడం లేదన్నారు. పరిశ్రమలు, ఉద్యోగాలు వస్తే అందరికీ వస్తాయా లేక ఒక కులానికే వస్తాయా అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నను కూడా గ్రామాల్లో ఉన్న అన్ని పార్టీల నాయకులను అడగాలన్నారు. వైసీపీ నాయకులు ముస్లింలలో అన్ని రకాలుగా అపోహలు సృష్టించేందుకు యత్నిస్తారని, తెలుగుదేశం, జనసేనతో సహా కూటమి మొత్తం ముస్లింల 4% రిజర్వేషన్లకు కట్టుబడి ఉంటామన్నారు. ఐదేళ్లలో నరసరావుపేట పార్లమెంట్ పరిధిలో 50 షాదీఖానాలు నిర్మించి ఇస్తానని ఇప్పటికే హామీ ఇచ్చానన్నారు. ప్రత్తిపాటి పుల్లారావును జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రత్తిపాటిపై పోటీ చేస్తున్న వ్యక్తి ప్రవర్తన, వ్యక్తిత్వాన్ని అందరూ తెలుసుకోవాలన్నారు. గతంలో తెలుగుదేశం నేత పట్టాభిని దూర్భాషలాడుతూ కావటి మనోహర్‌నాయుడు మాట్లాడిన ప్రసంగాన్ని సభికులకు వినిపించారు. ప్రత్తిపాటి పుల్లారావుతో పాటు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

చంద్రబాబుతోనే నైపుణ్యాభివృద్ధి: శరత్

నాదెండ్ల,మే 3: అందరి భవితకి భరోసా ఇచ్చే నైపుణ్యాభివృద్ధి జరగాలన్నా, యువత ఎదురుచూస్తున్న కలల కొలువులు రావాలన్నా చంద్రబాబుతోనే సాధ్యమని మాజీమంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు తనయుడు శరత్ అన్నారు. శుక్రవారం నాదెండ్ల మండలం కనపర్రులో తన తండ్రి ప్రత్తిపాటి పుల్లారావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ యువత సంక్షేమ కోసం అయన ఎంతో ఆలోచించి కూటమి మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలతో రాష్ట్ర యువతలో ప్రతిఒక్కరికీ మేలు జరుగుతుందన్నారు. నిరుద్యోగ భృతితో యువతకు ఉపశమనం లభిస్తుందన్నారు. నైపుణ్యశిక్షణకు కావాల్సిన కోర్సులు చేస్తూ వారి భవిష్యత్‌ను తీర్చిదిద్దుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

2018లో చంద్రబాబు ప్రారంభించిన ముఖ్యమంత్రి యువనేస్తం ఎంతో మంది జీవితాల్ని మార్చిందన్నారు శరత్. నాడు ఎంతోముందు చూపుతో ఆలోచించి చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటుచేస్తే జగన్‌రెడ్డి వాటిని పాడుబెట్టాడని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల యువతకు మేలు జరిగేలా ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధి, ఉద్యోగాల కల్పనకు ప్రత్యేక ఎంప్లాయిమెంట్ జోన్‌ల ఏర్పాటు విప్లవాత్మక నిర్ణయంగా నిలిచిపోనుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న డిజిటల్ లైబ్రరీల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరీక్షలకు సన్నద్ధమయ్యే అవకాశాలు యువత అందరికీ లభిస్తాయని ఈ సందర్భంగా శరత్ ప్రచారం చేశారు.

వైసీపీ పాలనలో అరాచకాలు తప్ప అభివృద్ధి లేదు

● కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు



కొత్తపాలెంలో జీవీ ఆంజనేయులుకు స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు

వినుకొండ, మే 3: వైసీపీ ప్రభుత్వం అరాచకాలకు అడ్డాగా మారిందని, గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని అవినీతితో జేబులు నింపుకోవడం తప్ప బొల్లా చేసింది ఏమీ లేదని ఎన్డీఏ కూటమి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విమర్శించారు. మండలంలోని శివాపురం, పార్వతీపురం, కొత్తపాలెం గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతోపాటు జనసేన సమన్వయకర్త నిశంకర శ్రీనివాసరావుతో కలిసి ఎన్నికల ప్రచారం శుక్రవారం ప్రారంభించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని మహిళలు ఉత్సాహంగా పెద్దసంఖ్యలో పాల్గొని హారతులతో స్వాగతం పలికారు. ముందుగా పాతపాటి పోలేరమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరిగి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలు కరపత్రాలను పంపిణీచేశారు. కొత్తపాలెంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జీవీ మాట్లడుతూ తెలుగుదేశం పార్టీకి కొత్తపాలెం కంచుకోటగా ఉందని, గతంలో చేసిన అభివృద్ధి తప్ప నేడు బ్రహ్మనాయుడు ఏమీ చేయలేదన్నారు. గుండ్లకమ్మ పరిసర ప్రాంతాల్లో తాగునీరు లేక ప్రజలంత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికార పార్టీ నాయకులకు కనపడడం లేదా అని ప్రశ్నించారు. బొల్లాపల్లిలో చెరువులు నింపేందుకు సాక్షాత్తు సీఎం రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నామని చెప్పి నేటికి సంవత్సరం గడిచినా ఎక్కడ ఆ పనులు ప్రారంభించిన దాఖలాలు లేవన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు నెలల్లో వినుకొండ ఘాట్‌రోడ్డును నిర్మిస్తామని, వరికపూడిశెల ప్రాజెక్టు ద్వారా సాగు, తాగునీరు అందిస్తామని అన్నారు. జలజీవన స్రవంతి ద్వారా ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి ద్వారా నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

పార్టీలో చేరికలు

వినుకొండ, మే 3: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలంలోని పార్వతిపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావు సమక్షంలో బొల్లాపల్లి మండలం లింగయ్యకుంటతండ, మర్రిపాలెం గ్రామాల నుంచి వైసీపీ నుంచి 20 కుటుంబాలు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో బొల్లాపల్లి మండల అధ్యక్షుడు గోవిందనాయక్‌తోపాటు, వినుకొండ మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికార వైసీపీ నుంచి 35 కుటుంబాలు టీడీపీలో చేరిక

వినుకొండటౌన్, మే 3: పట్టణంలోని 3వ వార్డులో అధికార వైసీపీ నుంచి 35 కుటుంబాలు ఎన్డీఏ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు సతీమణి గోనుగుంట్ల లీలావతి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కొల్లి సుబ్బారెడ్డి, పట్టా సుభాని, యలమంద, షేక్ సుభాని, కృష్ణయ్య, మస్తాన్ వలి, అబ్బాని, పట్టా ఖాజా, హుస్సేన్(ఫ్రూట్), బక్కా ప్రకాశ్, కాలం శ్రీను, అయ్యప్ప, సందాని, మల్లయ్య, కందుల బాలయ్య, కోటిరెడ్డి, లక్ష్మీనరస య్య, జార్జి, ఖాశిం, మౌలాలి, రఫీ, రహీం, అశ్వాక్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారితో మక్కెన మల్లికార్జునరావు మాట్లడుతూ గతంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వ్యవహారశైలి చూశామని, జీవీ ఆంజనేయులుతోపాటు ఎంపీ కృష్ణదేవరాయలు గెలుపుతో మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం లీలావతి మాట్లడుతూ ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపునకు ప్రతిఒక్కరు కష్టపడి పనిచేయాలని పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తారని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండుటెండలో జీవీ ప్రచారం

వినుకొండ, మే 3: ఉమ్మడి కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు ఎన్నికల ప్రచారం మండుటెండను సైతం లెక్కచేయకుండా జోరుగా కొనసాగుతోంది. వినుకొండ మండలం చీకటీగలపాలెం, అందుగుల కొత్తపాలెం, శివాపురం, కోటప్పనగర్, గాంధీనగర్, హరిజనకాలనీ, గోనుగుంట్లవారిపాలెం, ఏనుగుపాలెం, పెదకంచర్ల గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు కొణిజేటి నాగశ్రీనురాయల్, బీజేపీ నాయకులతో కలసి జీవీ శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అన్ని గ్రామాలలో జీవీకి ప్రజలంతా ఘన స్వాగతం పలికారు. గ్రామాలలోని సమస్యలు తెలుసుకొని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యలన్నీ పరిష్కరిస్తామని జీవీ హామీ ఇచ్చారు. అహంకారి బొల్లాను ఓడించాలని, రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో తీసుకురావడం చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని, పింఛన్ల పంపిణీని జగన్మోహన్‌రెడ్డి రాజకీయంగా వాడుకొంటున్నాడని, కూటమి అధికారంలోకి రాగానే ప్రతి లబ్ధిదారులకు వెయ్యి రూపాయలు చొప్పున పెంచి వలంటీర్ల ద్వారా పింఛలను ఇంటింటికీ పంపిణీ చేస్తామని తెలిపారు.



పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న గోనుగుంట్ల లీలావతి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు

రోడ్డు ప్రమాదంలో వైద్య విద్యార్థి మృతి

మల్కాపురం (విశాఖపట్నం), మే 3: ఆగి ఉన్న ట్రాక్టర్‌ను బైక్‌తో ఢీకొట్టిన ప్రమాదంలో ఓ వైద్య విద్యార్థి మృతిచెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన విశాఖనగరం సింధియా జంక్షన్ వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పల్నాడు జిల్లాకు చెందిన షేక్ జానీబాషా, అతని ఇద్దరి స్నేహితులు కొమ్మాదిలోని గాయత్రి వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. వీరు ముగ్గురూ ద్విచక్రవాహనంపై వేకువజామున మల్కాపురం నుంచి సింధియా మీదుగా నగరంలోకి వెళుతుండగా సింధియా జంక్షన్ వద్ద ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొన్నారు. దీంతో షేక్ జానీబాషా అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. అపస్మారక స్థితిలో ఉన్న వీరిని ఆస్పత్రికి తరలించారు. వీరి వివరాలు తెలియరాలేదు. జానీబాషా మృతి చెందిన విషయాన్ని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. తమ కుమారుడు ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్నట్టు షేక్ జానీబాషా తండ్రి పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

నాయీబ్రాహ్మణులను రోడ్డున పడేసిన జగన్

● టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాధర్

జాలాది (యడ్లపాడు), మే 2: జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవిలోకి వచ్చాక నాయీబ్రాహ్మణులను రోడ్డున పడేశాడని టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి మద్దిరాల గంగాధర్ విమర్శించారు. మండలంలోని జాలాది గ్రామంలో బీసీ డిక్లరేషన్, నాయీబ్రాహ్మణుల హామీలతో కూడిన కరపత్రాలను గురువారం రాత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయీబ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలుచేసిందన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాయీబ్రాహ్మణులపై దాడులు, దౌర్జన్యాలు తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. చంద్రబాబునాయుడు బీసీ డిక్లరేషన్‌లో నాయీబ్రాహ్మణులకు పెద్దపీట వేశాడన్నారు. నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న టీడీపీ వైపే మనమంతా ఉందామన్నారు. టీడీపీని గెలిపించుకుందాం.. నాయీబ్రాహ్మణుల జీవితాల్లో వెలుగు నింపుదాం అంటూ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు మాచర్ల హనుమంతరావు, గుంటుపల్లి కోటేశ్వరరావు, కోడూరు నాగేశ్వరరావు, చంద్రగిరి ఆదిబాబు, గుంటుపల్లి శ్రీనివాసరావు, దమ్మాలపాటి వరప్రసాద్, మాచర్ల శ్రీనివాసరావు, కె సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

రేపు గణపవరంలో ఎన్నికల సిబ్బందికి శిక్షణ

చిలకలూరిపేట, మే 3: ఈ నెల 5వ తేదీన చిలకలూరిపేట పక్కనే ఉన్న గణపవరంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే పీవోలు, ఏపీవోలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గణపవరంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకై అధికారులు ఏర్పాట్లు చేశారు.

వైసీపీ ప్రచారం కోసం మండుటెండలో ఉపాధి పనులు

● కనమర్లపూడిలో ఫీల్డ్ అసిస్టెంట్ నిర్వాకం

కనమర్లపూడి (శావల్యాపురం), మే 3: వేసవిలో తెల్లవారుజామునే ఉపాధి పనులు నిర్వహించాలని ఉన్నతాధికారులు ఓ వైపు చెబుతుంటే కొందరు ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఎన్నికల ప్రచారాల కోసం పనివేళలను మారుస్తూ మండుటెండలో ఉపాధిపనులు పెట్టి కూలీలను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు. మండలంలోని కనమర్లపూడిలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు శుక్రవారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారముందని తెలిసిన ఫీల్డ్ అసిస్టెంట్ పూర్ణచంద్రరావు ప్రతిరోజూ ఉదయాన్నే 7గంటలకు ప్రారంభిస్తున్న ఉపాధి పనిని ఉదయం 10గంటలకు రావాలని కూలీలకు సూచించాడు. పార్టీ ప్రచారాల కోసం మండుటెండలో పనులు పెట్టడమేంటని కూలీలు ప్రశ్నించారు. విషయాన్ని ఎంపీడీవో, ఏపీవోకి ఫిర్యాదు చేసేందుకు ఫోన్ చేయగా వారు అందుబాటులోకి రాలేదు. దీంతో ఫీల్డ్ అసిస్టెంట్ గంటలోపే ఉపాధి పనిని ముగించి కూలీలందరికీ మస్టర్‌లు వేసి ఇంటికి పంపించాడు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరిపించి ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలని పలువురు కూలీలు డిమాండ్ చేశారు.



19వ వార్డులో ప్రచారం చేస్తున్న ప్రత్తిపాటి స్వాతి, రుద్రమదేవి

రాష్ట్ర భవిష్యత్‌ను నిర్దేశించనున్న ఎన్నికలు ఇవి

● ప్రత్తిపాటి స్వాతి, రుద్రమదేవి

చిలకలూరిపేట అర్బన్, మే 3: రాష్ట్ర భవిష్యత్‌ను నిర్దేశించబోతున్న నిర్ణయాత్మక ఎన్నికలని, అప్రమత్తంగా ఉండి కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని మాజీ మంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు కుమార్తె డాక్టర్ స్వాతి, ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు సోదరి రుద్రమదేవి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 19వ వార్డులో ఇంటింటి ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో మార్పు అనివార్యమని ప్రతిఒక్కరూ గుర్తించాలన్నారు. ఇంట్లో అమ్మను, చెల్లెని కూడా అవమానించే వ్యక్తులు ఈ రాష్ట్రానికి పాలకులుగా అవసరమా? అని ప్రశ్నించారు. కూటమికి వేసే ప్రతిఓటు అభివృద్ధి, సంక్షేమం వైపు అని, వైసీపీకి వేసే ప్రతి ఓటు విధ్వంసం, అరాచకానికి లైసెన్స్ అని ప్రజలందరూ గుర్తించాలన్నారు. సైకిల్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయలను గెలిపించాలని కోరారు. సూపర్ -6 పథకాలపై ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రత్తిపాటిని గెలిపిస్తే చిలకలూరిపేట అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తారన్నారు. గతంలో చేసిన అభివృద్ధిని గుర్తుంచుకొని మరోసారి ఓటువేసి గెలిపించాలని అభ్యర్థించారు. కూటమి గెలుపుతో రాష్ట్ర యువతకు 20లక్షల ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయని, తద్వారా డిగ్రీలు, పీజులు చేతబట్టుకొని ఇతర రాష్ట్రాలకు ఉద్యోగాల కోసం వలస వెళ్ళాల్సిన అవస్థలు తప్పుతాయని స్వాతి అన్నారు.



ఉన్నవలో జరిగిన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న జీడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ కుర్రా రత్తయ్య, తదితరులు

ఉన్నవలో ఇంటింటి ప్రచారం

ఉన్నవ (యడ్లపాడు), మే 3: రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలన్నా, భావితరాలు ఆనందంగా జీవించాలన్నా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని మాజీ జీడీసీసీ బ్యాంకు డైరెక్టర్ కుర్రా రత్తయ్య పేర్కొన్నారు. మండలంలోని ఉన్నవ గ్రామంలో చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలును గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక అమలు చేయనున్న సూపర్‌సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తే, గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో విధ్వంసం జరిగిందన్నారు. మరోసారి జగన్‌కు ఓటేస్తే ప్రజల మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని, చంద్రబాబును సీఎంను చేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు శిక్షణ తరగతులు ప్రారంభం

వినుకొండ, మే 3: పట్టణంలో మార్కాపురం రోడ్డులోని భ్రమర టౌన్‌షిప్ జెనిక్ సిటీలో పారా లక్ష్మయ్య స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో శుక్రవారం సైన్స్ శిక్షణ తరగతులను వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మయ్య ప్రారంభించారు. మొదటిరోజు విద్యార్థులకు శరీరంలో నీటి శాతం తెలిపే విదానం, సర్క్యూట్స్ అండ్ సౌండ్స్ గురించి వివరించారు. ఈ సందర్భంగా పారా లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రయోగశాలల ద్వారా అభ్యసించడంతో వారికి విద్యపై ఆసక్తి పెరిగి మంచి ఫలితాలు సాధించగలరన్నారు. 9, 10 ఉత్తీర్ణత శాతం సాధించిన విద్యార్థులకు శిక్షణ ఇస్తామని తెలిపారు.

స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ప్రారంభం

వినుకొండ టౌన్, మే 3: సక్సెస్ ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో సురేష్‌మహల్ రోడ్డులోని ఇండియన్ బ్యాంకుపై 3 నుంచి 9వ తరగతి చదివే విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్‌పై ఉచిత శిక్షణ కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో న్యాయవాది ముట్లూరి ఎలీషాబాబు మాట్లాడుతూ స్పోకెన్ ఇంగ్లీష్ ద్వారా విద్యార్థులు తమ కెరీర్‌లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలన్నారు. ప్రభాకర్ ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం పట్టణ, గ్రామీణ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.



ఎలక్ట్రికల్ సైకిల్‌ను విద్యార్థికి అందజేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు

విద్యార్థికి ఎలక్ట్రికల్ ట్రైసైకిల్ పంపిణీ

వినుకొండ, మే 3: ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో బీఏ చదువుతున్న దివ్యాంగుడైన విద్యార్థి ఎస్ ఆదిత్యకు జస్ట్ ఇవాంజలికల్ సర్వీస్ సహకారంతో ఎలక్ట్రికల్ సైకిల్‌ను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సైకిల్‌ను అందజేసిన వారికి ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.